జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 07 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 60 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:36 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సరిహద్దుల్లో నేడు వాయుసేన మాక్ డ్రిల్స్

**హోంశాఖ ఆదేశాలతో హైదరాబాద్‌లోనూ నిర్వహణ**

న్యూఢిల్లీ,మే6(ప్రజాజ్యోతి): భారత్-పాకిస్థాన్ సరిహద్దులో భారత వాయుసేన బుధవారం మాక్ డ్రిల్స్ మొదలు పెట్టనుంది. ఇందులో రఫేల్, మిరాజ్ 2000, సుఖోయ్-30 వంటి అన్ని రకాల యుద్ధవిమానాలు పాల్గొననున్నట్లు- వాయుసేన

మిగతా1 2లో..

## భారత్-బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం

చారిత్రాత్మక ఒప్పందంపై మోడీ హర్షం

న్యూఢిల్లీ,మే6(ప్రజాజ్యోతి): భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇరు దేశాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తోన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. స్వేచ్ఛా వాణిజ్య

మిగతా 2లో..

# గాలి జనార్ధన్ రెడ్డికి జైలు శిక్ష

**ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు**

## గాలి జనార్ధన్ రెడ్డి, తదితరులకు ఏడేళ్ల జైలు

ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు

మాజీ మంత్రి సబితను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు

పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా

ఇప్పుడు న్యాయం నన్ను నిర్దోషిగా నిలిపింది

**ఓబులాపురం కేసులో నిర్దోషిత్వంపై సబిత**



ఓబులాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనులశాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పన జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబులాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనులశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది.

హైదరాబాద్,మే 6(ప్రజాజ్యోతి): భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. గాలి జనార్దన్ రెడ్డితో సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ప్రస్తుతం గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలోని గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఓబులాపురం మైనింగ్ కేసులో ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు కావడంతో ఆయనపై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' అనే పొలిటికల్ పార్టీని స్థాపించి 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గాలి జనార్దన్ రెడ్డి గంగావతి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మళ్లీ బీజేపీలో చేరిపోయారు. అయితే.. సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం కూడా ఉంది. ఇకపోతే ఓఎంసీ కేసులో గాలి జనార్దన్ రెడ్డి ఇప్పటికే కొంత కాలం జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. ఓబులాపురం మైనింగ్ కేసులో విచారణ దాదాపు 13 ఏళ్లకు పైగానే సాగింది. 3,,400 డాక్యుమెంట్లను పరిశీలించి, 219 మంది సాక్ష్యులను విచారించి.. కర్ణాటక

మిగతా 2లో..

## పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు
- ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు



న్యూఢిల్లీ,మే6(ప్రజాజ్యోతి): పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని అన్నారు. జార్ఖాండ్‌లోని రాంచీలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు.

ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి

మిగతా 2లో..



## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి

హైదరాబాద్,మే6(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి శ్రీమతి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.

## ఆర్టీసీ సమ్మె వాయిదా

- ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ
- మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జేఏసీ



హైదరాబాద్,మే6(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు- కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె

మిగతా 2లో..

# మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సిద్ధం

**సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న నగరం**

అందాల పోటీలు తెలంగాణకు గర్వమన్న జూపల్లి

తెలంగాణ సంప్రదాయం నచ్చిందన్న మిస్ ఇండియా నందినీ



హైదరాబాద్,మే6(ప్రజాజ్యోతి): మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పోటీల్లో పాల్గొనేందుకు అందాలభామలు భాగ్యనగరానికి చేరుకుంటున్నారు. వందకు పైగా దేశాల నుంచి వచ్చే సుందరీమణులకు స్వాగతం పలికేందుకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో మిస్‌వరల్డ్ పోటీలపై హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వర్లడ్ సీఈవో జూలియా, మిస్ఇండియా వరల్డ్ నందిని గుప్తా, పటేల్ రమేశ్ రెడ్డి, జయేశ్ రంజన్, సోనూసూద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు జరగడం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ పోటీల కోసం వస్తున్న ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభూతిని పంచేలా

మిగతా 2లో..

# రేవంత్ రెడ్డివి దివాలాకోరు రాజకీయం

- సీఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్,మే6(ప్రజాజ్యోతి): ద తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ-ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కపేక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు

మిగతా 12లో..

## రోడ్డుప్రమాద బాధితులకు ఊరట

ఆస్పత్రుల్లో లక్షన్నర వరకు ఉచిత వైద్యం

ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,మే6(ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ప్రమాదంలో గాయపడ్డ వెంటనే నగదు రహిత చికిత్స అందించేలా ప్రవేశపెట్టనున్న

మిగతా 2లో..

## ముఖ్యమంత్రి రేవంత్ ముక్కుసూటి మనిషి

అప్పలు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది

గత ప్రభుత్వం నిర్వాకంపైనే సీఎం మాట్లాడారు

ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?

కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా

కేటీఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు

హైదరాబాద్,మే6(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి

మిగతా 2లో..

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఖేల్ కతం..

- ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర పరువు తీశారు
- చేతగాని గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టారు
- రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో చేసింది.
- ఏమి చేయలేదని ముఖ్యమంత్రి అబద్దాలాడుతున్నారు
- సీఎంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బండి సంజయ్
- రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్



ఎల్లారెడ్డిపేట, మే 6(ప్రజాజ్యోతి): రాష్ట్రానికి ఎక్కడా అప్పు పుట్టడం లేదని, అణా పైసా ఎవరూ ఇవ్వడం లేదని, బ్యాంకులకు వెళితే తమను దొంగల్లాగా చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఎల్లారెడ్డిపేట ఇచ్చారు. మంగళవారం ఆయన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో లో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. ఢిల్లీకి వెళితే ప్రధాన మంత్రి తో పాటు కేంద్ర మంత్రులు అపాయింట్ మెంట్లు ఇవ్వలేదని

మిగతా 12లో..

# సంపాదకీయం

## అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !

యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి. ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి. రావణుడు యుద్దానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన,దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి విడిపడ్డ ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మొహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మొహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించాలని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది. పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు ఆశించినవిగా ఉ ండకపోవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది. ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు. పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనకా యుద్ధ తంత్రం దాగివుంది. అందుకే ప్రతి చర్యా పాక్‌ను కట్టడి చేసేలా ఉంటున్నాయి. భయంతో చస్తున్న పాక్ నేతలు అనవసర ప్రేలాపనలు పేలుతున్నారు. ఇదంతా అక్కడి ప్రజలకు కూడా తెలుసు. అందుకే అక్కడి పాలకులపై వ్యతిరేకత వస్తోంది తప్ప..భారత్‌పై పాక్ ప్రజల్ల ద్వేషం కానరావడం లేదు. ఉగ్రవాదాన్ని ఎగదోసే విధానం సరికాదని, పాక్ ప్రశాంతంగా ఉండాలి వారుకోరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు యుద్ధనీతిలో భాగంగా అనుసరిస్తున్నవిగా గుర్తించాలి. అలాగే మరిన్ని కఠిన చర్యలకు కూడా భారత్ సిద్ధంగానే ఉందని కూడా గుర్తించాలి.

## ముఖ్యమంత్రి రేవంత్ ముక్కుసూటి మనిషి

మొదటిపేజీ తరువాయి..

శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చిట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు- మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు- వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్లా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పలు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు.

## ఆర్టీసీ సమ్మె వాయిదా

మొదటిపేజీ తరువాయి..

చేస్తే నష్టం జరుగు తుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ- ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉ ద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటు- న్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు- సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ప్రభుత్వంతో సుదీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు- పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యులర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రి-టైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు- తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు- వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

## మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మిస్ వరల్డ్ గ్లోబల్ యూనిట్‌కి వేదిక అన్న ఆయన.. మన రాష్ట్ర సంప్రదాయం, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటేందుకు ఇదో చక్కని అవకాశమన్నారు. పర్యాటకశాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆహారం, సంస్కృతి, పర్యాటకాన్ని ప్రపంచానికి చాటేందుకు ఈ పోటీలు దోహదం చేయనున్నాయన్నారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకొనేందుకు ఇదో మంచి అవకాశం. అందరం కలిసి ఈ పోటీలను విజయవంతం చేయాలి. వీవీఐపీల కోసమే అందాల పోటీలు అనే అభిప్రాయం లేకుండా సామాన్యులు సైతం హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నాం. ఈ పోటీలను తిలకించాలనే ఆసక్తి ఉన్నవారు పర్యాటక శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని జయేశ్ రంజన్ సూచించారు.ఇండియా మిస్ వరల్డ్



2025 పోటీలకు ప్రాతినిథ్యం వహిస్తున్న మిస్ ఇండియా నందిని గుప్తా తనను హైదరాబాద్ బిర్యానీ, ఇరానీ చాయ్ కట్టి పడేశాయని తెలిపారు. తనకు తెలంగాణ ఎంతగానో నచ్చిందని, ఇక్కడ గొప్ప చరిత్ర ఉందని కొనియాడారు. కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీతో ఫాస్ట్ గా డెవలప్ అవుతున్న సిటీ- హైదరాబాద్ అని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ పోటీల కోసం వచ్చిన నందిని గుప్తా.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గురించి తెలుసుకుని సంబురపడ్డారు. ఇప్పటికే తెలంగాణలోని పలు చారిత్రక కట్టడాలు, ఆలయాలు, పర్యాటక స్థలాలను సందర్శించారు. పోచంపల్లి హ్యాండ్లూమ్స్ తనకు ఎంతో నచ్చాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. యాంగస్ట్ స్టేట్ అయినా కూడా ఇక్కడ హాస్పటాలిటీ బాగుందని కొనియాడారు. 'అందరికీ నమస్కారం.. తెలంగాణకు తప్పకుండా రండి..' అంటూ తెలుగులో మాట్లాడారు నందిని గుప్తా. తెలంగాణ గురించి మాట్లాడిన ప్రతిసారి తనకు గొప్ప అనుభూతి కలుగుతుందని మిస్ ఇండియా నందిని గుప్తా అన్నారు. ఇక్కడి సంస్కృతి, అభివృద్ధి ఎంతో గొప్పగా ఉంటాయన్నారు. హైదరాబాద్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతోందన్న ఈ అందాల భామ.. ఇక్కడి ప్రజలు ప్రేమను పంచుతున్నారన్నారు. హైదరాబాదీ బిర్యానీ నుంచి ఇరానీ చాయ్ వరకు ఆహారం అద్భుతంగా ఉటుందని చెప్పారు. పోటీ-ల్లో పాల్గొనే ప్రతి యువతి ఒక గొప్ప లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారని చెప్పారు.

## గాలి జనార్ధన్ రెడ్డికి జైలు శిక్ష

మొదటిపేజీ తరువాయి..

ఫారెస్ట్ ల్యాండ్స్‌లో గాలి బ్రదర్స్ మైనింగ్ తవ్వకాల వల్ల 884.13 కోట్ల రూపాయలను రాష్ట్రం నష్టపోయిందనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి సీబీఐ కోర్టు తుది తీర్పు వెల్లడించడం గమనార్హం. 2007 జూన్ 18న ఓఎంసీకి లీజులు కేటాయిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్దేశపూర్వకంగానే 'క్యాప్టివ్' అనే పదాన్ని తొలగించారని, తద్వారా అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై 2009లో డిసెంబర్ 7న తొలిసారి సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టులో స్టే రావడం, మళ్లీ డివిజన్ బెంచ్ స్టే ఎత్తివేయడం.. ఇలా పలు రకాల పిటిషన్లు వేయడంతో దాదాపు 15 ఏళ్ల పాటు విచారణ కొనసాగింది. ఐదేళ్లు దర్యాప్తునకే సమయం పట్టింది. 2009 నుంచి 2014 వరకు సీబీఐ నాలుగు ఛార్జిషీట్‌లను దాఖలు చేసింది. ఓఎంసీ వ్యవహారంలో 2011లో ఛార్జిషీట్‌ను తొలిసారి వేయగా.. 2014లో తుది ఛార్జిషీట్ తర్వాత సుదీర్ఘంగా విచారణ జరిగింది. 219 మంది సాక్షులను విచారించింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పలు సాక్ష్యాలు, ఆధారాలను సీబీఐ సేకరించింది. అనంతపురంలోని ఓబుళాపురంలో గనుల కేటాయింపు, తవ్వకాలకు సంబంధించి అత్యాధునిక పరికరాలతో సీబీఐ ఆధారాలు సేకరించింది. అక్రమంగా తవ్వకాలు, రవాణా, ఎగుమతులు, విక్రయాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు- సీబీఐ గుర్తించింది. ఏపీ, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై పూర్తి ఆధారాలు, సాక్ష్యాల సేకరణతో 2014లో తుది ఛార్జిషీట్ దాఖలైంది. విదేశాలకు అక్రమంగా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేశారని, అక్రమ బినామీ లావాదేవీలు జరిగినట్లు- గుర్తించామని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఈ కేసు విచారణలో మొత్తంగా 3337 డాక్యుమెంట్లను పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించిన 68 హెక్టార్లలో కాకుండా పెద్ద ఎత్తున మైనింగ్ చేపట్టినట్లు సీబీఐ గుర్తించింది. ఈ కేసులో విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందగా.. ఏ6 శ్రీలక్ష్మిని 2022లో ఈ కేసు నుంచి తెలంగాణ హైకోర్టు డిశ్చార్జి చేసింది. మొత్తంగా ఈ కేసునుంచి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఊరట దక్కడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై బాధ పడ్డాను. న్యాయ వ్యవస్థ ద్వారా తనకు న్యాయం జరుగుతుందని నమ్మాను. ఈరోజు అదే జరిగింది. కానీ, ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డాను. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారు

## పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

మొదటిపేజీ తరువాయి..

వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేంద్రప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు. పాకిస్థాన్‌పై దాడి విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మేం మద్దతు ఇస్తామని చెప్తూనే.. మరోవైపు దేశాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారు. పహల్గాం ఘటన విషయంలో ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని భాజపా సీనియర్ నేత రవిశంకర్ మండిపడ్డారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిపై విమర్శలు చేయడంపై కాంగ్రెస్ తీరును బిజెపి ఎండగట్టింది

## బీఆర్ఎస్ అభివృద్ధి గాలిబుడగ

**అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారు**
**నాటి ఆర్టీసీ సమ్మెతో ఎంతమంది చనిపోయారు**
**కేసీఆర్ నిర్వాకంతో నెలకు 6వేల కోట్లు వడ్డీ కడుతున్నాం**
**కేటీఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా తిప్పికొట్టిన సీతక్క, చామల**

హైదరాబాద్,మే 6(ప్రజాజ్యోతి):గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవుపలికారు. ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉ సురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమానపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతంలో 52 రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిందని తెలిపారు. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. 'తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు-న్నావా కేటీ-ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు- అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు- కాదు.. రూ.27 కోట్లే. కేటీ-ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. మీరు దోచుకున్నంత దేశంలో ఎవరూ దోచుకోలేదు. కేటీ-ఆర్‌కు సిగ్గు శరం లేదు. కాళేశ్వరంలో ఓ అధికారి జైలుకి వెళ్ళాడు. మీరు చెప్పేనే కరెక్ట్ అనేది దుర్మార్గపు ఆలోచన. నీ పగటి కలలు నెరవేరవు. రేపటికి రేపు సీఎం కుర్చీలో కేటీఆర్ కూర్చోలేడు' అంటూ వ్యాఖ్యలు చేశారు. దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది. రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా. మేనిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు వద్ద పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు. కేటీఆర్ చెప్పిన 2000 ఎకరాలు తీసుకురావాలి. ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి. పిట్ట కథలు చెబుతుందు.

## భారత్-బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేశాయి. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన మోడీ.. భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదరడంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా కుదిరింది. ఈ అగ్రిమెంట్ రెండు దేశాలకు లాభాదాయకం. బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రాత్మక మైలురాయి. ఇది మా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుతుంది. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టు-బడి, వృద్ధి, ఉ ద్యోగ సృష్టి, ఆవిష్కరణలను ఉత్ప్రేరకపరుస్తుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## సరిహద్దుల్లో నేడు వాయుసేన మాక్ డ్రిల్స్

మొదటిపేజీ తరువాయి..

అధికారులు వెల్లడించారు. దాదాపు ఐదున్నర గంటలపాటు- ఇవి కొనసాగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. దీంతో సరిహద్దు ఎయిర్‌పోర్టుల్లో విమానాల రాకపోకలు పూర్తిగా నిలిపివేయనున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సూచన మేరకు సంక్షోభ సమయంలో పౌరులు వ్యవహరించాల్సిన తీరుపై దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టనున్నారు. ఇదే సమయంలో భారత వాయుసేన కూడా రాజస్థాన్‌లోని అంతర్జాతీయ సరిహద్దులో భారీస్థాయిలో విన్యాసాలు చేసేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పైలట్లకు ఇచ్చే సమాచారాన్ని వాయుసేన జారీ చేసింది. మరోవైపు శత్రుదేశం దాడులు చేస్తే సురక్షితంగా ప్రాణాలు కాపాడుకోవడంపై అవగాహన కల్పించేందుకు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా దాదాపు 300 ప్రాంతాలను ఎంపిక చేశారు. వైమానిక దాడులు, బాంబు దాడులు జరిగితే ఎలా రక్షించుకోవాలో ప్రజలు, విద్యార్థులకు తెలియజేయనున్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర మార్గదర్శకాలను అనుసరించి ఈ డ్రిల్స్ చేపడతారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్‌ను రక్షణ శాఖ బృందాలు నిర్వహించనున్నాయి. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, గోల్కొండ, కంచన్ బాగ్, మల్లాపూర్‌లోని ఎన్ఎఫ్‌సీలలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ ఉ న్నతాధికారులు మంగళవారం వెల్లడించారు. పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలను భారత్ తీసుకుంది. సింధు జాలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాక్‌కు చుక్క నీరు వెళ్లడం లేదు. అలాగే భారత్ గగనతరంలో పాక్ విమానాలను నిషేధించింది. ఇక పాకిస్థాన్‌ను అష్టదిగ్బందం చేసేందుకు భారత్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. అన్నింటిని చేస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌ను ఏకాకిని చేసేందుకు భారత్ తన ప్రయత్నాలను తీవ్రతరం చేసింది. మరోవైపు ప్రధాని మోదీ.. త్రివిధ దళాల అధిపతులతో వరుసగా సమావేశమయ్యారు. సోమవారం రక్షణ శాఖ కార్యదర్శితో సైతం ప్రధాని మోదీ సమావేశమైయ్యారు.ప్రధాని మోదీ ఇలా వరుస భేటీలతో.. పాకిస్థాన్‌పై భారత్ కీలక నిర్ణయం తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది. అదీకాక.. దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే అన్ని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణలోని హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇంకోవైపు ఢిల్లీ, ముంబయి, చెన్నై తదితర నగరాలతోపాటు- 259 ప్రదేశాల్లో మెగా సెక్యూరిటీ- డ్రిల్ నిర్వహించనున్నారు.

## రోడ్డుప్రమాద బాధితులకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం మే 5సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీ-ట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఎవరైనా మోటారు వాహనం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైతే, ఈ పథకం కింద దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వారికి ఉచిత చికిత్స లభిస్తుంది . ప్రమాద బాధితుడు ప్రభుత్వ లేదా నియమిత ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు.ఈ పథకం కింద, బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి తదుపరి ఏడు రోజుల వరకు గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు ఉచిత చికిత్స అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం తెలిపింది.



# బిసి మేలు కోలుపు రథ యాత్ర

- మేమెంతో మాకంత వాటా సాధించేవరకు పోరాటం కొనసాగిస్తాం
- జిల్లా కేంద్రంలో మరియు వాంకిడిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలి
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి





**కొమరం భీం జిల్లా ప్రతినిధి మే 06 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేలు కోలుపు రథ యాత్ర ఈ రోజు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నది జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినాదంతో బీసీ మేల్కొపు రథ యాత్ర కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నది స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హాజరై మాట్లాడారు. సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాటం చేసి యుక్త వయసు నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి పోరాటంలో మార్గదర్శకంగా నిలిచిన తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ గడ్డబిడ్డ కావడం ఇక్కడి ప్రజల అదృష్టమని తెలంగాణ ప్రజల స్ఫూర్తి ప్రదాతయైన వారి విగ్రహాలను, స్మారక చిహ్నాన్ని కొమురం భీమ్ ఆసిఫా జిల్లా కేంద్రంలో, వారి స్వగ్రామం వాంకిడిలో రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రకు స్థానిక బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డా. రమేష్, బీసీ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కోట వెంకన్న, యువజన సంఘం అధ్యక్షులు ప్రణయ్, కొక్కిరాల సాయి తదితరులు స్వాగతం పలుకగా ప్రణయ్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా డా. రమేష్, కోట వెంకన్న మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్‌కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసభట్టు మధుసూదన్ రాజు రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు గజవెల్లి మనోహర్ నామాని అర్జున్ బీసీ సంఘం నాయకులు పురుషోత్తం భాలేష్,నాగోష్ శంకర్ వెంకన్న, బొట్టుపల్లి సాయికృష్ణ, ఆవిడపు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని కట్టె కర్మాగారాలను వెంటనే మూసివేయాలి




**కొమరం భీం జిల్లా ప్రతినిధి మే 06 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లాలో గల అనుమతులు లేని కట్టె కర్మాగారాలను వెంటనే మూసివేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానికులు కట్టే షామిల్ల అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కలప దొంగలకు నిలయంగా మారుతున్న కట్టేసాములపై చర్యలు చేపట్టి అడవులను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అడవులను నాశనం చేస్తూ అడవి సంపదను నాశనం చేస్తున్న అనుమతులు లేని కట్టే కర్మగారాలను వాటిని నిర్వహిస్తున్న వ్యక్తులపై చట్టపర చర్యలు తీసుకుంటూ జిల్లా అడవి సంపదను కాపాడుతూ అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది జిల్లాలో కొందరు అడవి దొంగల ముఠాలుగా మారి అడవి సంపదను కొల్లగొడుతూ జిల్లా కేంద్రంలో అడిగినోనికి అడిగినంత చూసినోనికి చూసినంత రాస్తా అన్నోనికి రాసినంత ముడుపులు చెల్లిస్తూ కొల్లగొడుతున్న అడవి సంపదను సంరక్షిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతూ ప్రైవేట్ వ్యక్తులకు సహజ సంపద అక్రమ మార్గంలో వెళ్లకుండా అక్రమ కలప కార్ఖగారాలపై ఫారెస్ట్ అధికారులు దాడులు చేసి అడవి సంపదను కాపాడాల్సిన బాధ్యత ఉందంటున్న స్థానికులు.

# ఇద్దరు అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం అందజేత



**ఖానాపూర్ మే 6(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లో ఏర్పాటైన వెడ్మ ఫౌండేషన్ తరపున అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారు మంగళవారం ఉదయం అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికీ వెడ్మ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కోరింగ అక్షయ్ నగదు ఆర్థిక సహాయం అందజేశారు ఉట్నూర్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మైసా రాజేషుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఎమ్మెల్యే ని కలసి చికిత్స నిమిత్తం డబ్బులు కావాలని కోరగా... వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తనవంతుగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అదేవిధంగా ఉట్నూరు పట్టణంలోని దాస్ నగర్ కు చెందిన ముసల్లే మాణిక్ పక్షపాతంతో బాధపడుతున్న పరిస్థితుల్లో 10 వేల రూపాయలను అందించారు.

# పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచిపోవాలి

- అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 6 మే :** భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, ఆదిలాబాద్ జిల్లా రాతసారధి.పతంగే బ్రహ్మానంద్ ఆదేశాల మేరకు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బజార్ హత్నూర్ మండల రెవెన్యూ అధికారి డిప్యూటీ తాసిల్దార్ హీరాలాల్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది మరియు వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం. ఏప్రిల్ 27.2025 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగింది. .భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే మండల రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని బజార్ హత్నూర్ భారతీయ జనతా పార్టీ శాఖ తరపున కోరడం జరుగుతుంది. ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలిపీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు తెలంగాణలో ఎక్కడ ఉన్నా కూడా పాకిస్తాన్ కి వెళ్ళిపోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బజార్ హత్నూర్ బిజెపి మండల శాఖ నాయకులు.కొత్త శంకర్. అలికే గణేష్. చట్ల సుకుదేవ్. నానం రమణ వెంకన్న.మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్

- ఏఎస్పి అవినాష్ కుమార్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 6(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇటీవల మోటార్ సైకిల్ పై వెళ్తున్న దంపతులను అడ్డగించి చైన్ స్మార్ట్ స్నాచింగ్ చేసి పారిపోయిన ఇద్దరినీ మంగళవారం అరెస్టు చేసినట్లు ఏ ఎస్ పి అవినాష్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు గత నెల ఏప్రిల్ 30వ తేదీ రాత్రి ఇద్దరు దంపతులు మోటార్ సైకిల్ పై వెంగవపేట వెళ్తున్న క్రమంలో కావేరి కుటీర్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బాధిత మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడు భర్త మెడలోని బంగారు గొలుసు దోచుకుని మోటార్ సైకిల్ పైపారిపోయిన సంఘటన జరిగింది దంపతులు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ మేరకు చైన్ స్నాచింగ్ చేసిన దొంగలను గాలించారు మంగళవారం ఉదయం మందలాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఈ వ్యక్తులను తనిఖీ చేయగా వాళ్లు పారిపోయే ప్రయత్నం చేశారన్నారు దీంతో వారిని వెంబడించి పట్టుకొని విచారించగా దొంగతనాన్ని ఒప్పుకున్నారని అన్నారు ఈ కేసులో నాందేడ్ జిల్లా సోనారి తాలూకా పొన్నలకు చెందిన పర్బాజీ బాలాజీ తల్వేద గ్రామానికి చెందిన అలిశెట్టి శ్రీనివాస్ లను పట్టుకొని రిమాండ్ చేశామన్నారు రికవరీ చేసిన బంగారు పుస్తెలతాడు రెండు తులాలు బంగారు గొలుసుతులం ఇద్దరు దంపతులు తమ దేనిని అంగీకరించడంతో వారికిఅప్పగించినట్లు ఏ ఎస్ పి తెలిపారు చాకచక్యంగా దొంగల్ని పట్టుకున్న కానిస్టేబుల్ సంతోష్ సత్యనారాయణ లను ఎస్పీ జానకి షర్మిల అభినందించారు ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు ఈ ప్రెస్ మీట్ లో సీఐ రూరల్ మున్నూరు కృష్ణ రూరల్ ఎస్సై జి లింబాద్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు భైంసా ప్రాంత ప్రజా ఫిర్యాదు దారులకు అందుబాటులో

- జిల్లా ఎస్పీజి. జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 6(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని భైంసా డివిజన్లో ప్రతి బుధవారం నిర్వహించే పోలీస్ ప్రజా ఫిర్యాదుల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు భైంసా క్యాంపు ఆఫీస్ లో పిర్యాదు దారులకు అందుబాటులో ఉంటారు. జిల్లా షీ టీం సిబ్బంది పాల్గొంటారని అన్నారు భైంసా సబ్ డివిజన్లొ ఉన్నటువంటి పిర్యాదు దారులు నేరుగా పిర్యాదులు చేసుకోవచ్చని ఎస్పీ జానకి అన్నారు.

# బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే6, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోసి గ్రామంలో బాల్యవివాహం జరగబోతున్న సమాచారం అందుకున్న బాలల పరిరక్షణ శాఖ అధికారులు సకాలంలో స్పందించి వివాహాన్ని అడ్డుకున్నారు. బోసి గ్రామానికి చెందిన 14ఏళ్ల మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్టు సమాచారం అందడంతో బాలల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై, సీడిపిఒ సరోజినీ, ఏసీడిపిఒ నాగలక్ష్మి, బాల పరిరక్షణ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు అక్కడికి చేరుకొని వివాహాన్ని నిలిపివేశారు. ఇరు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, బాల్యవివాహం వల్ల ఏర్పడే దుష్పరిణామాలను వివరించారు. అనంతరం ఇద్దరు కుటుంబాల నుంచి కూతురు మేజర్ అయ్యే వరకు వివాహం జరిపించబోమని హామీ పత్రాలు రాసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన స్థానికులు, బాలిక భవిష్యత్తు దృష్ట్యా చర్యలు తీసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు.

# దూప దీప నైవేద్య పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే6, (ప్రజాజ్యోతి) :** ధూప దీప నైవేద్య పథకాన్ని తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో అరత కలిగిన దేవాలయాలకు వర్తింపజేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఈ పథకం కింద ఆయా ఆలయాలకు నెలకు రూ. 4 వేలు ధూప దీప నైవేద్యం కోసం, రూ. 6 వేలు అర్చకునికి గౌరవ భృతి కలుగుతుందని ఆయన అన్నారు.ఈ పథకం కోసం అరత కలిగిన దేవాలయాలు దరఖాస్తుచేసుకోవాలనీ అలాగే పూర్తి చేసిన అప్లికేషన్లను ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆఫీసులో ఈ నెల 25లోగ అందచేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

- రైల్వే ప్రైవేటికరణ చేయడం ఆపాలి
- ప్రయాణికులకు భద్రత కల్పించాలి



**కాగజ్ నగర్ రూరల్ మే6 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని మెరుగవున సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికుల భద్రత ఉద్యోగుల భద్రత కాపాడాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఇటీవల కాలంలో రైల్వే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో వందలాది ప్రయాణీకులతో పాటు రైల్వే సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించకుండా రైల్వే సిబ్బందిపైన ఇతర సాంకేతిక లోపాలను సాకుగా చూపి తప్పుకుంటున్నది. రైల్వే రంగంలో ప్రైవేటీకరణ విధానాలు గత 10 సం?ల కాలంలో వేగంగా అమలవుతున్నాయి. దీనివల్ల రైల్వేలో పర్మినెంట్ సిబ్బందిపై పనిభారం తీవ్రంగా పెరిగింది. రైల్వే ఉన్నతాధికారుల వేధింపులు అధికమయ్యాయి. రైల్వే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ తదితర సిబ్బందికి ఉద్యోగ భద్రత కొరవడింది. ఈ నేపథ్యంలో రైల్వే భద్రతపై కేంద్ర ప్రభుత్వం యొక్క వైఖరిని నిరసిస్తూ, రైల్వే ప్రైవేటీకరణను ఆపాలని అన్నారు. లేనిచో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ జిల్లా కమిటీ సభ్యులు చంద్రన్న సంజీవ్ శంకరమ్మ రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

- ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న గిర్నూర్ ప్రజలు
- ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు కేటాయిం చిన్యాయం చేయాలి




**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి మే 6 :** ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతకలు జరిగినవని పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో బజార్ హత్నూర్ మండలం గిర్నూర్ గ్రామానికి చెందిన చాకలి గంగామణి మంగళవారం రోజు బజార్ హత్నూర్ ఎంపీడీఓ కు ఒక వినతిపత్రం ఇచ్చింది. ఆమెకు మద్దత్తుగా గిర్నూర్, కాండ్లి గ్రామ యువత, నాయకులు తోడుగా వచ్చి ఎంపీడీఓ తో మాట్లాడారు. చాకలి గంగామణి భర్త చనిపోయారు, ఆమె ఇద్దరు పిల్లలతో రేకుల గుడిశలో ఉంటుంది. అరత గల వారిని లేదని అనరులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు.ప్రతీ గ్రామం లో ఇందిరమ్మ కమిటీలు పారదర్శకత పాటించలేదని కాండ్లి గ్రామానికి చెందిన జాదవ్ సుభాష్ అన్నారు. గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి నిరుపేదలకు ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆయన తో పాటు పలువురు గిర్నూర్ గ్రామస్తులు ఉన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం.శ్రీనివాస్

**కొమరం భీం జిల్లా ప్రతినిధి మే 06 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్స్ అసోసియేషన్ల జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపులో భాగంగా 2025 మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటుందని తెలియజేస్తూ సమ్మె నోటీస్ కొమరం భీం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ వృద్ధుల జిల్లా అధికారి పి డి కి సమ్మె నోటీసు అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయి, వీటితో పాటు ఐ సి డి ఎస్ నిర్వీర్యం చేస్తూ ఐసిడిఎస్ (ప్రైవేటీకరణ విధానాలు ఈ కాలంలో అనేకం తెచ్చింది. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మినీ టీచర్స్ సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీలను మోసం చేస్తున్నది. అని అన్నారు. 2025 మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మా సంఘం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కూడా పాల్గొనాలని నిర్ణయించాము.అని అన్నారు

**నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి :** 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి అంగన్వాడీలను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలి. పర్మినెంట్ పైన గుజరాత్ హైకోర్టు ఆదేశాలను అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లకు గ్రాట్యుటీపైన సుప్రీంకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేయాలి. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను రెగ్యులరైజ్ చేయాలి. హెల్పర్లకు రూ.26,000/లు మరియు టీచర్లకు రూ.32,000/లు కనీస వేతనాలు చెల్లించాలి.

నెలకు కనీస పెన్షన్ రూ.9,000/-లు ఇవ్వాలి. 45వ మరియు 46వ ఐసీ యొక్క సిఫార్సుల ప్రకారం పెన్షన్, ఇసి ఐ, పీఫ్ మొదలైన సౌకర్యాలు కల్పించాలి. నూతన జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఈపి) ఉపసంహరించుకోవాలి. నిర్బంధ విద్యా వ్యవస్థకు ఈ సి సి ఈ ని లింక్ చేయరాదు పెన్షన్, ఎక్స్ గ్రేషియా మరియు ఇతర సామాజిక భద్రతా చర్యలు నిర్ధారించేవరకు ఉద్యోగాల నుండి తొలగించరాదు. ఈసిసి ఈ చట్టం ప్రకారం ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేయటానికి తగిన ఆర్థిక కేటాయింపులు చేయాలి. పౌష్టికాహారం పరిమాణాన్ని నాణ్యతను పెంచాలి. సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఏ రూపంలోనూ ఐసిడిఎస్ ప్రైవేటీకరణ చేయరాదు ఐ సి డి ఎస్ సి లో కార్పొరేట్ ప్రమేయం, నగదు బదిలీ, పిఎంట్రీ, మొబైల్ అంగన్వాడీ సెంటర్స్ నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలి.



ఐసిడిఎస్సిని బలహీనపరిచే లబ్దిదారులకు సధరాల ప్రయోజనాల కోసం ఆధార్ను తప్పనిసరిగా అనుసంధానం చేయడం, పథకాల డిజిటలైజేషన్ పేరుతో ప్రజల పై నిఘా మరియు వారిని లక్ష్యంగా చేసుకోవటం, కేంద్రీకృత వంటగదిని ప్రవేశపెట్టడం ద్వారా ప్రైవేటీకరణ మొదలైన అన్ని చర్యలను ఉపసంహరించుకోవాలీ వేతనాలకు ఆన్లైన్ పనికి షరతులు పెట్టే విధానాన్ని రద్దు చేయాలి మంచి నాణ్యమైన ట్యాబ్లు, డేటా ప్యాక్ 52 నెట్వర్క్ సౌకర్యం ఇవ్వాలి. అన్ని ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి రైతులు వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలి ఈ యూనియన్ జిల్లా నాయకులు అంజలి రాథోడ్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడీ జాతీయ బీసీసంఘ అధ్యక్షుడు కృష్ణయ్య చిత్రపటాలకు పాలాభిషేకం



నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే6 (ప్రజాజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం బి.సి. కుల గణన చేపడుతునందుకు నిర్మల్ జిల్లా కేంద్రంలో బీ.సీ సంఘ నాయకులు భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బి.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్యల చిత్ర పటలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బి.సి. సంక్షేమ సంఘ అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్ బిసి సంఘ నాయకులు డాక్టర్ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీ శేషాదాసుల ఆరాధన ఉత్సవాలు



**గద్వాల మే 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారుడు శ్రీ శేషదాసుల 140వ,ఆరాధన ఉత్సవాలు ఆదిశిలా క్షేత్రం మల్దకల్ లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. శీ శేషదాసుల వంశస్తులైన శేషగిరిరావు, దీరేంద్ర దాస్,రాఘవేంద్ర దాస్, విష్ణు,శశాంక ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మంగళవారం శ్రీ సత్యనారాయణ పూజ, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సంగీత కాకండికి ఆదోని, వసంతా చారి అధ్యాపకులు, జయరామాచార్య ఆధ్వర్యంలో పురాణ ప్రవచనాలు వినిపించారు. శేషదాసుల వారి మహిమ గురించి భక్తులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా దీరేంద్రదాస్ మాట్లాడుతూ.. ఉత్సవాలు విజయవంతంగా ముగియడానికి భక్తుల సహకారం, దేవాలయ నిర్వహకుల సహకారం ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, పట్వారీ అరవిందరావు, చంద్రశేఖర రావు, బాబురావు, మధుసూదనా చారి, రమేష్, రవి, ప్రాణేష్, వెంకోబారావు, మనోహర్ రావు, ప్రకాష్ రావు, గోపాల్ రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మే 15 లోపు మండల బూత్ కమిటీలు కన్వీనర్లను నియమించాలి

– బీజేపీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు అంజన్ కుమార్







**గద్వాల డివిజన్ మే 06 (ప్రజా జ్యోతి):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం డీకే బంగ్లాలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో సంఘటన సంరక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టి.అంజన్ కుమార్ మాట్లాడుతూ, ఈ నెల15వ,తేదీన బిజెపి పార్టీ అన్ని మండల కమిటీలు పూర్తి చేయాలని అన్నారు.ప్రతి మండల కమిటీలలో మహిళలు,ఎస్సీ ,ఎస్టీ లు ఎక్కువగా ఉండాలని అన్నారు.బిజెపి పార్టీలోకి స్వయం శక్తి గల మహిళలు ఎక్కువగా లీడర్షిప్ పెంపొందించాలని ఎందుకనగా చట్టసభలో 33వ శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వంలో 50 శాతం అవకాశం ఉంటుందని అన్నారు.గద్వాల జిల్లా కేంద్రంలో 592 అన్ని పోలింగ్ బూతులలో అన్ని కమిటీలు పూర్తిచేయాలని అన్నారు.ఈ నెల 15వ తేదీ లోపు మండలంలోని బూతు కమిటీలు పూర్తి చేసి,శక్తి కేంద్ర కమిటీలు పూర్తి చేసి,శక్తి కేంద్ర కన్వీనర్లను నియామించాలని అన్నారు.సంస్థాగత ఎన్నికల్లో మండల అధ్యక్షులు పాత్ర కీలకమని అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న పార్టీ బిజెపి పార్టీని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,జిల్లా ప్రభారీ విద్యా సాగర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,అక్కల రమ సాయిబాబా,జయలక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివా రెడ్డి,రాజగోపాల్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాసు,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ తదితరులు ఉన్నారు.

# రాజీవ్ వికాసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

– ఎంపీడీవో కోటేశ్వర్



**నాగర్ కర్నూల్, ( టౌన్ )మే 06 ప్రజా జ్యోతి** రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నాగర్ కర్నూల్ మండల పరిషత్ కార్యాలయంలో ఈ కింద తెలిపిన తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించ బడుతాయని ఎం.పి.డి.ఓ కోటేశ్వర్ తెలిపారు. అవురాసిపల్లి, చందుబట్ల, గన్యాకుల, మంతటి, నర్సాయిపల్లి, నల్లవల్లీ, వనపట్ల, గ్రామాల లబ్ధిదారులకు ఈనెల 8వ తేదీన ఉదయం 10:30 కు, బొందలపల్లి, కుమ్మెర గ్రామాల లబ్ధిదారులకు ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గం.లకు ఇంటర్వ్యూ లు నిర్వహించ బడతాయ లబ్ధిదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో సమయానికి రావాలని ఎమ్.పి.డి.ఓ అన్నారు.

# మునిసిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలి

– సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి



**గద్వాల మే 06.(ప్రజాజ్యోతి ప్రతినిధి):**ఈనెల 20వ, తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి పిలుపునిచ్చారు.మంగళవారం వడ్డేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన మునిసిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని,8 గంటల పని దినం కొనసాగించాలని,రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో చట్టం చేయాలని,ఉపాధి హామీ పనిని 200 రోజులకు పెంచి,రోజు వారి కూలి 600 రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్ల తో కేంద్ర కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు రైతు సంఘాలు వ్యవసాయ కూలీ సంఘాలు అన్నీ కలిసి మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే ఈ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్మిక శక్తిని చాటాలని పిలుపునిచ్చారు.కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకునే దాకా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులకు సెలవులు లేకుండా పనిచేయిస్తున్నారని వారాంతపు సెలవులు అమలు చేయాలని కోరారు.20వ,తేదీన మునిసిపల్ కేంద్రమైన శాంతినగర్ పట్టణంలో భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో అన్ని రంగాలకార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు వడ్డేపల్లి మండల కార్యదర్శి సంజీవరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మునిసిపల్ యూనియన్ నాయకులు శివన్న, శేఖర్, మధు, రాఘవేంద్ర, బీసన్న, సుందర్ రాజు, పార్వతమ్మ, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# జమ్ములమ్మ దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**గద్వాల డివిజన్ మే 06.(ప్రజాజ్యోతి)** గద్వాల పట్టణ పరిధిలోని జమ్మిచేడు లో వెలసిన జమ్ములమ్మ దేవతకు మొక్కుబడులు చెల్లించుటకు మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులు వేల మంది హాజరు కావడంతో జమ్ములమ్మ గుడి భక్తుల రద్దీతో నిండిపోయింది.అమ్మవారి దర్శనానికి భక్తులు చాలా సమయం వేచి చూడాల్సి వచ్చింది.అలాగే గద్వాల్ ఎర్రవల్లి ప్రధాన రహదారి వాహనాల రాకపోకలు సమయంలో ట్రాఫిక్ పూర్తి రద్దీగా మారి ఆలయ పరిసరాలు చేరుకోవడానికి గంటల సమయం పట్టింది. పోలీసులు చాకచక్యంగా ట్రాఫిక్ ను నియంత్రించినప్పటికి వాహనాలలో వెళ్లే వృద్ధులకు మహిళలకు చంటిబిడ్డలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖాదికారులు స్పందించి దేవాలయం దగ్గర భక్తులకు అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.





# ధరణి స్థానంలో 'భూభారతి' భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగింది: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్




**గద్వాల మే 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.మంగళవారం ఇటిక్యాల మండలం వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెడుతున్న భూ భారతి(ఆర్వోఆర్)చట్టం అమలులో భాగంగా జిల్లాలో ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలోని 28 మండలాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.గతంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి వచ్చేదని,ఇక ఇప్పుడు అధికారులు ప్రజల వద్దకు వచ్చి,వారి అర్జీలను ప్రత్యక్షంగా స్వీకరిస్తున్నారని తెలిపారు.భూభారతి చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,అర్హులను గుర్తించి ఈ నెలాఖరులోపు వారికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు.మొదటి రోజు భూ సమస్యలపై గోపాల్ దీన్నే గ్రామంలో 21 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడుతున్నాయని, మీ సేవా కేంద్రాల్లో ఫీజు ఉంటుందని, ఈ సదస్సుల్లో మాత్రం రైతులు ఎటువంటి ఫీజు లేకుండా తమ హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు,భూ స్వభావం తప్పులు,నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, పెండింగ్ సాదా బైనామా,సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప,ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

– గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ

**గద్వాల డివిజన్ మే 06 (ప్రజాజ్యోతి):** ట్రాఫిక్ రూల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని గద్వాల్ ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు సూచించారు.మంగళవారం గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోపై ట్రాఫిక్ సంబంధించిన జాగ్రత్తలు,నిబంధనలు తెలియజేసే స్టిక్కర్లను అతికించి,మైక్ ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ,ప్రజలకు రక్షణ కల్పించేందుకు ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తున్నామని అన్నారు.ప్రతి ఒక్కరు క్షేమంగా గమ్యం చేరాలన్నదే పోలీసుల లక్ష్యమని ఆయన తెలియజేశారు.మద్యం తాగి వాహనాలు నడపరాదని,సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం ప్రాణాపాయం అని ప్రజలకు తెలియజేశారు.వేగం కన్నా ప్రాణం మిన్న



కాబట్టి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరాయాలని పలు ట్రాఫిక్ నిబంధనలను వివరించడం జరిగింది.అలాగే ఆపద సమయంలో ఎమర్జెన్సీ నెంబర్లకు ఫోన్ చేసి సాయం పొందాలని సూచించారు.అలాగే ప్రతి ఒక్కరూ లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలను,ఇతర వాహనాలను నిలుపరాదని,రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను దగ్గరలోని ఆసుపత్రులకు తరలించాలని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు పలు సూచనలు చేశారు.మద్యం సేవించి వాహనం నడపరాదని,తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు.రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు.అతివేగం ప్రమాదకరమని జాగ్రత్తగా వాహనాలు నడపలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ అన్నారు.ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు లైసెన్సును రద్దు చేస్తామన్నారు.రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ తాము క్షేమంగా ఉండడంతో పాటు ఎదుటివారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 14న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

– విశ్రాంత ఆప్తాలామిక్ అధికారి శివారెడ్డి



**నాగర్ కర్నూల్, (టౌన్) మే 6 ప్రజా జ్యోతి** జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ,రామకృష్ణ టాకీస్ రోడ్డులోని శోభ ఆప్టికల్ లో ఈ నెల14 (బుధ వారం) ఉదయం 9:00 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ అధికారి బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్సు ద్వారా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎనుగొండ లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలిపారు. రోగులకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, సాధారణ పరీక్షలు ప్రతి రోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలన్నారు. ఇతర వివరాల కు 9440454284-8106333324 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# అంధులు ఆశ్రమ పాఠశాలకు అడ్మిషన్లు ప్రారంభం

ప్రిన్సిపాల్ ఓ రాములు






**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 6** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అంధులు ఆశ్రమ పాఠశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ రాములు ఒకహొ ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రహొ వికలాంగులు వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో నడుపుతున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల కళాశాల నందు 2025 నుండి 26హొ సంవత్సరం గాను 1 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకుహొవయస్సు కలిగిన. 40 శాతం అందత్వం కలిగిన డాక్టర్హొసర్టిఫికెట్ ను తీసుకొని అంధులైన విద్యార్థిని విద్యార్థులు వారి వయస్సు ను బట్టి పాఠశాల కళాశాల వివిధ తరగతుల్లో చేరుటకు 80 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ పాఠశాలలో చదువుతున్న అంధులైన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వసతు ఉచిత భోజనం ఒక్కొక్క విద్యార్థికి 4 జతల బట్టలు ప్రభుత్వంహొ సమకూర్చు నని వసతులు ఉచితముగా కల్పించుతుందని వారన్నారు. అడ్మిషన్లకు మహబూబ్ నగర్ లో నడుపుతున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమం పాఠశాల/ కళాశాల పిల్లలమర్రి రోడ్ మహబూబ్ నగర్ నందు స్వయంగా గాని ఫోన్ నెంబర్ 9618243794 ద్వారా గాని సంప్రదించవలసినదిగా ఆయన తెలిపారు.

# జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు: జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే06:**కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహ పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ , చిన్న మరియు మధ్యతరహ పరిశ్రమల సంస్థ జిల్లాకు మేనేజర్ ఈ డి సిఅసిస్టెంట్ మేనేజర్ ఈడిసి పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు ఇతర వివరాలకు www.nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ ను 9966171253 సంప్రదించాలని సూచించారు.




# తరుగుపేరిట దోపిడీని అరికట్టాలి

– ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్
– క్వింటాల్‌కు 2.5కిలోల తరుగుతో రైతుకు అన్యాయం
– కొనుగోలు కేంద్రాల దగ్గర రైతుల పడిగాపులు



**గద్వాల మే06(ప్రజా జ్యోతి ప్రతినిధి):**తరుగుపేరిట దోపిడిని అరికట్టాలని,కొనుగోలు కేంద్రం వద్ద నిల్వ ఉంచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేపట్టి రైతుకి మేలు చేయాలని మంగళవారం మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో పీఏసీఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ సందర్శించి మాట్లాడారు.ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ,వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద తరుగు పేరిట 40 కేజీల బస్తాకు 600 గ్రాముల గన్నీ బ్యాగుల తరుగు తీయ్యాల్సి ఉండగా,కిలోన్నర వరకు తరుగు పేరిట దోపిడీ చేయడం అన్యాయమని ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు.అలాగే క్వింటాల్ ధాన్యానికి హమాలి చార్జీలు వసూలు చేస్తూన్నారని,ఈ చార్జీలు రైతులపై వేయకుండా పూర్తి మొత్తానికి ప్రభుత్వమే పూర్తిగా భరించాలని తెలిపారు.వెంటనే కొనుగోలు జరపాలని,ధాన్యం అమ్మిన తర్వాత ధాన్యం డబ్బులతో పాటు బోనస్ కూడా కలిపి ఇవ్వాలని కోరారు.రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారికి కావాల్సిన తాగునీరు,టెంట్లు మరియు ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.రైతులు తమ పంటను వడ్ల కొనుగోలు కేంద్రం దగ్గర 20 రోజుల పాటు ఉంచిన కుడా ధాన్యాన్ని కొనకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని,తేమశాతం 17 ఉంటే వడ్లను కొనాలని ప్రభుత్వము ఒకవైపు చెబుతున్న మరోవైపు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని రైతులు కొనుగోలు కేంద్రం వద్ద నిద్రాహారాలు మాని,పడిగాపులు కాస్తూ,పందుల బెడదతో అనేక రకాలుగా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్ తిమ్మప్ప, లక్ష్మన్న, గోపాల్,చిన్న రాముడు, ఆశన్న, కృష్ణ, బలిజ రాజు, నాగేష్, రమేష్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్ ప్రాథమిక పాఠశాలలో

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే06:**నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జిల్లా అథ్లెటిక్స్ మరియు మద్దూర్ వాలీ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరం ను జిల్లా అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి రమణ పిఈటీ చే ప్రారంభించారు. అలాగే శిక్షణకు కావలసిన అట వస్తువులను క్రీడాకారులకు అందజేశారు.ఈ యొక్క శిక్షణ శిబిరంలో మద్దూరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని నిర్వాహకులు భాస్కర్,ఫయాజ్ సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, వివిధ పాఠశాల విద్యార్థులు,క్రీడా కారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చెయ్యాలి



### వైద్యాధికారి డాక్టర్ సరోజ

**చెన్నరావుపేట మే06 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందించవలసిన సేవల గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచ నలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓ ఆర్ ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపినారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల ఆరోగ్య కార్యకర్తల సమన్వయతో పనిచేసి మంచి ఫలితాలు రాబట్టాలని ఉన్నతమైన సేవలందించాలని కోరినారు. సఖి సిబ్బంది వారు అందించు సేవలపై వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో సహకరించి అవసరమైన వారికి సేవలందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సి హెచ్ ఓ భద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత ఆరోగ్య పర్యవేక్షకులు ప్రేమలత, సువార్త , సఖి సిబ్బంది స్వప్న కేస్ వర్కర్, శోభారాణి లీగల్ కౌన్సిలర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల ఇంట సిరుల పంట ఆయిల్ పామ్ సాగుతో రైతుకు భరోసా

**భీమదేవరపల్లి మే 6 ప్రజాజ్యోతి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో ఉద్యాన శాఖ,కే ఎన్ బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులు గోపాల్ రెడ్డి ఆయిల్ ఫామ్ క్షేత్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ హార్టికల్చర్ అధికారి సుస్మిత మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుచేసే రైతులు ఆందోళనపడాల్సిన అవసరం లేదని భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ 100% భరోసా కల్పిస్తుంది అని తెలిపారు ఎరువుల, నీటి యజమాన్యపద్ధతులు, డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని రైతులకు, వేసవిలో ఆయిల్ పామ్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఆయిల్ ఫామ్ సాగు చట్టబద్ధతతో కూడుకున్నదని రైతులు సందేహ పడాల్సిన అవసరం లేదని మంచి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడికి కృషి చేయాలని అన్నారు. 2025-26 సంవత్సరంకు కొత్తగావిస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. కేన్ బయో సెన్సెస్ డిస్టిక్ మేనేజర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ సాగు చేసే రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు ఆయిల్ ఫామ్ టన్నుకు ధర 20,000 ఉంది అని తెలిపారు. ఆయిల్ ఫామ్ రైతులు ఆందోళన పడవద్దు అనిప్రస్తుతానికి రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఎల్కతుర్తి మండలంలోని బావుపేట్ గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని కూడా ములుగులో నిర్మిస్తామని తెలిపారు. కొత్తగా సాగు చేసే రైతులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మహిపాల్, జైన్ ఫీల్డ్ ఆఫీసర్ శివ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నెలాఖరులోగా అంగన్వాడీ కేంద్రాల పనులు పూర్తి చేయాలి



- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- అధికారులతో సమీక్ష సమావేశం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 06, ప్రజా జ్యోతి :** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో వివిధ వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

అభివృద్ధి పనుల పురోగతిని గురించి జిల్లా కలెక్టర్ కు అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన విద్యుత్తు, తాగునీరు, టాయిలెట్స్ పనులను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన కిచెన్ షెడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర అధికారులు, సీడిపి ఓలు పాల్గొన్నారు.



# ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి





- జిల్లాలో 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**పరకాల, మే 06, ప్రజా జ్యోతి :** జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రలలో సరిపోను టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని, వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం చౌటపర్తి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, చేసిన ఏర్పాట్లను కలెక్టర్ అధికారులు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులు, నిర్వాహకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ నాగరాజు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రేపు మైనారిటీ గురుకులంలో ప్రవేశాలకు లక్కీ డిప్..



**ములుగు, మే 06 (ప్రజాజ్యోతి) :** ములుగు మండలంలోని దేవగిరి పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను రేపు (గురువారం )ఉదయం 10 గంటల 30 నిమిషాలకు డ్రా పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో నాన్ మైనారిటీ విభాగంలో బిసి ,ఎస్సి ,ఎస్టి, ఓసి విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సకాలంలో హాజరుకావాలని కోరారు. లక్కీ డిప్ పర్యవేక్షకులుగా డీఎండబ్ల్యూఓ రవీందర్, ఆర్ ఎల్ సి రమేష్ లాల్ హట్కర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ రుహీనా హాజరుకానున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం

**మరిపెడ, మే 06 (ప్రజాజ్యోతి) :** మరిపెడ మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు అధ్యక్షతన మరిపెడ తహసిల్దార్ సైదులు సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వేసవి సెలవులలో ఇలాంటి సమ్మర్ క్యాంప్ కార్యక్రమముల ద్వారా పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించడానికి, సెలవులు ఆహ్లాదకరంగా గడుపుకోవడానికి, నూతనమైనటువంటి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వంచే ఇంగ్లీష్ లాంగ్వేజ్ కమ్యూనికేషన్ స్కిల్స్,గణిత నైపుణ్యాలు,భౌతిక శాస్త్ర,జీవశాస్త్ర ప్రయోగాలు, ఇండోర్ అవుట్ డోర్ గేమ్స్,చిత్రలేఖనము,పాటలు, నృత్యములు,ధ్యానము,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మొదలగునవి నేర్పించడానికి నిర్ణయం తీసుకున్న ప్రభుత్వాన్ని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులందరూ మే 6, 2025 నుండి మే 20, 2025 వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి పదిన్నర గంటల వరకు ఇచ్చే ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ నైపుణ్యాలు పెంపొందించుకొని సెలవులని ఆనందంగా,ఆహ్లాదకరంగా గడపాలని కోరారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యంత ఉన్నతమైన ఫలితాలు సాధించి మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించినందుకు అధికారులను, ఉపాధ్యాయ బృందాన్ని వారు హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సమావేశంలో విశిష్ట అతిథి గా మరిపెడ మండల విద్యాధికారిణి అనితాదేవి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, స్వప్న,శౌరి, ప్రసాదరావు, రమేష్ రెడ్డి,జహీదా, సురేష్, రాజకుమారి, అనిత, సుధ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ




**వరంగల్ సిటీ, మే 06(ప్రజాజ్యోతి) :** ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూర్ణచంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ మనిషికి ఊపిరితిత్తుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ధూమపానం వంటి అలవాటుకు దూరంగా ఉండాలని అన్నారు. అలాగే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలన్నారు. ఆస్తమా నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి శుభ్రమైన వాతావరణం, సరైన ఆహారం, వ్యాయామం అవసరం అని ఆయన తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో ఊపిరితిత్తుల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచంద్ రెడ్డి, వైద్యులు డాక్టర్ సునీల్, డాక్టర్ అరుణ్, సెంటర్ హెడ్ నమ్రత, మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మరియు హాస్పిటల్ సిబ్బంది మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్

**రాయపర్తి, మే 6, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని బి ఆర్ఎ స్ మండల పార్టీ కార్యాలయం లో మే 07/5/25 బుధవారం ఉదయం 8:30 గంటలకు బీఆర్ఎస్ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మూణావత్ నరసింహ నాయక్ అధ్యక్షతన మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించబడును. ఈ సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొనున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొననున్నారు. కావున మండల కమిటీ నాయకులు, అన్ని గ్రామలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ కమిటీ నాయకులు మహిళా నాయకు రాండ్లు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరు.

# బాల వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర - నిరుపేద వృద్ధులకు వీల్ చైర్స్ పంపిణీ



**మరిపెడ, మే 06 (ప్రజాజ్యోతి) :** బాల వికాస సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో అమెజాన్ కంపెనీ వారు అందించిన వీల్ చైర్స్ ను బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ కాళ్లు లేక పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న రెండు గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు వీల్చర్స్ అందించినట్లు ఆమె తెలిపారు. బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ సహా కోఆర్డినేటర్ జుజారి ఉపేంద్ర, మూడు వినోద, రాజబాబు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఇతర దేశస్థులు ఎవరైనా ఉంటే గుర్తించండి

### - తాసిల్దార్‌కు వినతి పత్రం అందించిన బిజెపి శ్రేణులు



**వెంకటాపురం, మే 06 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇండియా,పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వెంకటాపురం బీజేపీ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మండల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా పాకిస్తానీయులు, బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు, అక్రమ చొరబాటు దారులు నివసించినట్లయితే అలాంటి వ్యక్తులను గుర్తించి వెంటనే వారి వారి దేశాలకు తిప్పి పంపాలని కేంద్రం ప్రభుత్వం ఆదేశించినందున అ కార్యక్రమాన్ని చేపట్టాలని స్థానిక తహసీల్దార్ లక్ష్మీ రాజయ్యకు బిజెపి నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్,ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్,యువ మోర్చా అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్,దళిత మోర్చా అధ్యక్షుడు కోగిల శీను,కిసాన్ మోర్చ అధ్యక్షుడు తోట సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి

### - అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**పరకాల, మే 06, ప్రజా జ్యోతి :** రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి. అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని నడికూడ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయగా మంగళవారం మండలంలోని ముస్త్యాల పల్లి, సర్వాపూర్ గ్రామాల్లో జరిగిన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. భూ సమస్యలు లేని నియోజకవర్గంగా పరకాలను తీర్చిదిద్దుతానని, గ్రామలలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి గ్రామ రెవెన్యూ పరిధిలో త్వరలోనే ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత పకడ్బందీగా సరళమైన పద్ధతిలో నిర్వహించడం చారిత్రాత్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డాక్టర్ నారాయణ, నడికూడ తాహసిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### పరకాల ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ

**పరకాల, మే 06, ప్రజా జ్యోతి :** పరకాల పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని, పరకాల పట్టణంలో ఎస్సీ బాయ్స్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మించాలని, పరకాల పట్టణంలో ఉన్న ఎస్ ఎం ఎస్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల ముఖ్యమంత్రి వ్యాఖ్యలు బాధాకరం

### తమ హక్కులను అడగడం తప్పెలా అవుతుంది
### ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండించిన విశ్రాంత ఉద్యోగులు

కోదాడ టౌన్, మే 6 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్ల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పలువురు విశ్రాంత ఉద్యోగులు ఒక ప్రకటనలో తెలిపారు. తాము రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు తీవ్రంగా కృషి



చేశామని ఎన్నికల్లో తమకు ఇచ్చిన హామీలనే అమలు చేయమని కోరుతున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు న్యాయంగా రావాల్సిన డిఏలు, పిఆర్సి బకాయిలు, సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ కార్డులు, తాము దాచుకున్న జిపిఎఫ్ బకాయిలను అడగడం తప్పు ఎలా అవుతుందన్నారు. తక్షణమే జేఏసీ నేతలతో సమావేశం జరిపి సమస్యలన్నిటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను ముఖ్యమంత్రి ప్రజల్లో చులకన చేసే విధంగా మాట్లాడే ధోరణిని మానుకోవాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, రఘువర ప్రసాద్, ఖలీల్ అహ్మద్, అప్పారావు లు ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండించారు.

## సయ్యద్ అమీర్ బి నుర్జాహ బేగం మృతి బాధాకరం

### తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు

కోదాడ టౌన్, మే 6(ప్రజా జ్యోతి): పేదల వైద్యుడిగా పేరొందిన ఆర్.ఎం.పి వైద్యుడు డాక్టర్ ఖాజా సతీమణి సయ్యద్ అమీర్ బి నూర్జహాబేగం మృతి చాలా బాధాకరమని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం అనంతగిరి



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో డాక్టర్ ఖాజా నివాసానికి వెళ్లి గత రెండు నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందిన నూర్జహా బేగం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ ఖాజా కుటుంబం ఆంధ్ర ప్రాంతం నుంచి ఎన్నో ఏళ్ల క్రితం అమీనాబాద్ గ్రామానికి వచ్చి స్థిరపడి ఇక్కడ కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించారని వారి సేవలను కొనియాడారు. వారి పిల్లలను కూడా ఉన్నత స్థాయిలో తీర్చిదిద్ది అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. వారి మృతి అమీనాబాద్ గ్రామ ప్రజలకు తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. సంతాపం తెలిపిన వారిలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మం, జిల్లా ఉపాధ్యక్షులు సరికొండ నాగరాజు, అమీనాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, కాశి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

తుంగతుర్తి, మే 6,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గానుగబండ గ్రామ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం కమిటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన



పోలేపాక పరశురాములు మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధిలో అంబేద్కర్ యువజన సంఘం కృషి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజల, సంఘం సభ్యుల సహకారం అందించాలని కోరారు.సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి, ప్రస్తుత అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులుగా అధ్యక్షులుగా పోలేపాక పరశురాములు, ఉపాధ్యక్షుడిగా పాల్వాయి అంబేద్కర్, ప్రధాన కార్యదర్శిగా పోలేపాక సందీప్, కోశాధికారి పోలేపాక గవాస్కర్, సంయుక్త కార్యదర్శి పోలేపాక అంజి, గౌరవ సలహాదారు పోలేపాక వీరమల్లు, సలహాదారులుగా సతీష్, సుదర్శన్, కమలాకర్, సుదర్శన్, నరేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి

### ప్రిన్సిపల్ నిర్మల వెల్లడి

నిడమనూరు, మే 06(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయింది. కళాశాలలో ఎంపీసీ, బైపిసి ,ఎంఈసి ,సిఇసి గ్రూపులలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ బి నిర్మల తెలిపారు. ఒక్కొక్క గ్రూప్ కి 40 సీట్లు చొప్పున ఉన్నాయని ఆన్ లైన్ లో దరఖాస్తులు మే 5 - 20వ తేదీ వరకు చేసుకోవాలన్నారు.. %న్జూ:183.82.97/ఎర్స్త్ర% ఆన్ లైన్ వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థుల ఎంపిక ఎస్ఎస్ సి మెరిట్ ఆధారంగా ప్రభుత్వ రిజర్వేషన్ ప్రక్రియ ఆధారంగా జరుగుతుందన్నారు.నీట్ ,ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు,నిపుణులచే కెరియర్ గైడెన్స్ కౌన్సిలింగ్ స్కాలర్షిప్, ల్యాభులు, క్రీడలు, సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ తదితర ఎన్నో రకాల సాహిత్య కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ సౌకర్యాన్ని పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ నిర్మల కోరారు.

# ఉచిత పథకాలు రద్దుచేసి ఉచిత విద్య, వైద్యం మాత్రమే అందించాలి

### ఎకరంలోపు వ్యవసాయ భూములకు నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలి

### సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

సూర్యాపేట టౌన్,మే 06(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అనవసరమైన ఉచిత పథకాలు రద్దుచేసి ప్రజలకు కావలసిన నాణ్యమైన విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందించాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఉచిత పథకాల పేరుతో గొప్పలకు పోయి వేలాది కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా ప్రజలకు అవసరమయ్యే విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందిస్తే ప్రజలందరూ స్వాగతిస్తారని తెలిపారు. ఉచిత విద్య అందిస్తే ఎంతోమంది నిరుపేదల పిల్లలు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జబ్బు చేస్తే ఆసుపత్రుల్లో వైద్యం ఖర్చు భరించే శక్తి లేక వైద్యానికి దూరమై ఎంతోమంది పేదల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో విద్య, వైద్య రంగానికి భారీగా నిధులు కేటాయించి ఉచితంగా



అందించాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం అంత ఉపయోగకరంగా లేదని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే అయినప్పటికీ బస్సుల్లో పురుషులు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని మహిళల సిగపట్లు తప్పడం లేదని చెప్పారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూరే విధంగా దృష్టి పెట్టి పాలన కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఉచితల పేరుతో ప్రభుత్వం చేసే అప్పులకు ప్రజల పై పన్నుల భారం పడుతుందని విమర్శించారు. ప్రజలకు కావలసిన విద్య,వైద్యం తో పాటు నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తే అంతకన్నా అవసరాలు ప్రజలు ప్రభుత్వాలను అడగరని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జీవో ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాస సముదాయాలు ఏర్పరచుకున్న వారికి రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టేదారు పాసుపుస్తకాలు ఉండి ఎకరంలోపు ఉన్నటువంటి భూములకు నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి అయితే గాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎస్.కె రషీద్, సారగాండ్ల కోటేశు, వెంకట్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన చండూర్ ఆర్డీవో

నాంపల్లి,మే,06(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్



యార్డులో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం చండూర్ ఆర్డీవో శ్రీదేవి ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం విక్రయించడానికి వచ్చే వ్యవసాయ రైతులు తమ వడ్లను 17శాతం లోపు మ్యాచర్ వచ్చేటట్లు కల్లాల వద్ద ఆరబెట్టుకుని రావాలన్నారు. అలాగే మూడు శాతం లోపు తాలు ఉండేటట్లుగా చూడాలని కోరనైనది. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రతి వడ్ల గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం కల్పించే రూ.500 బోనస్ పొందాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్, ఆర్ఐ విజయ రెడ్డి, పిపిసి నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మందులతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే వేగంగా కోలుకుంటారు

### అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రంజిత్ కుమార్
### క్షయ వ్యాధి పేషెంట్లకు నిక్షయ్, పోషకాహార కిట్ల పంపిణీ

అనంతగిరి, మే 6(ప్రజ జ్యోతి): అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు కాలం మందులు వాడి, ఫాలో అప్ పరీక్షలు చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరారు. ఈ రోజు 23 మంది



వాడేవారికి ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకున్నట్లయితే వేగంగా కోలుకుంటారని,పూర్తి టీబీ పేషెంట్స్ కి పోషకాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ ఉపేందర్,టి.బి నోడల్ పర్సన్ ఉమా మహేశ్వరి,హెల్త్ అసిస్టెంట్ మధు బాబు, ఏఎన్ఎం ఉమా,ఆశాలు, నిక్షయ్ పోషకాహార కిట్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### ప్రభుత్వంలో రైతులకు తప్పని కన్నీరు

ఆత్మకూర్ ఎం మే 6 (ప్రజా జ్యోతి): ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అండగా ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్



ఐకెపి సెంటర్ల ద్వారా ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల అకాల వర్షానికి ధాన్యం తడిసి మొలక రావడం తో ఆరుగాలం కష్టపడ్డ రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మార్కెట్ యార్డులకు వచ్చే లారీఓనర్లు రైతుల దగ్గర బస్తాకు 3 రూపాయలు అదనంగా డిమాండ్ చేస్తున్నారు కాబట్టి సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రైతులకు సత్వర న్యాయం చేయాలని భారత రాష్ట్ర మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, మాజీ ఎంపిటిసి యాస కవిత, మండల సెక్రెటరీ కొండపల్లి అబ్బసాయిలు, మాజీ సర్పంచ్, కోల సత్తయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోరే వెంకన్న, కొమ్మరాజుల శ్రీను, కోరే బీరప్ప, నాతి స్వామి,ఎలగందుల విజయ్ యువజన నాయకులు, పంజాల రాజు, నాతి వినయ్, గడ్డం సతీష్, శ్రీనివాస్ రెడ్డి లోడి మధు, మల్గ క్రాంతి, శిగ మల్లేష్ మరియు రైతులు పాల్గొన్నారు

# డాన్స్ మాస్టర్లు ఐక్యంగా ఉండాలి

### తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శేఖర్

మిర్యాలగూడ, మే 06(ప్రజాజ్యోతి ): తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం ను మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని




అసోసియేషన్ భవనము లో నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ జిల్లా డాన్స్, స్పోర్ట్ అధ్యక్షుడు పాతన బోయిన శేఖర్,టౌన్ అధ్యక్షుడు అలుగుబెల్లి వెంకట్, జిల్లా కార్యదర్శి రాము లు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో పనిచేస్తున్నటువంటి డాన్స్ మాస్టర్లందరూ ఐకమత్యం గా ఉండాలని, జిల్లాల వారీగా అసోసియేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఏ జిల్లా వారు,ఆ జిల్లాలోనే తమ డాన్స్ వృత్తిని కొనసాగించాలే తప్ప,వేరే జిల్లాల మాస్టర్లు ఇంకొక జిల్లాకు వెళ్లి డాన్స్ నేర్పడం సమంజసం కాదన్నారు.త్వరలో జిల్లా కమిటీ సభ్యులు అందరికీ అసోసియేషన్ ద్వారా ఐడి కార్డులను అందజేస్తామని అసోసియన్ కాదని ఎవరైతే డాన్స్ మాస్టర్లు జిల్లాలో కొనసాగితే వారిపై అసోసియేషన్ తరపున చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఒక మాస్టర్ ఒక స్కూల్లో చేస్తున్నప్పు డు వేరే డాన్స్ మాస్టర్ వచ్చి నేను చేస్తాను అనడం తప్పు అన్నారు. యాజమాన్యం ద్వారా తమ స్కూల్లో ఎవరు పనిచేస్తున్నారు తెలుసుకొని ఆ స్కూల్ మాస్టర్ ని సంప్రదించిన తర్వాతనే డాన్స్ మాస్టర్లు వెళ్లాలనికోరారు.అసోసియేషన్ ద్వారా సభ్యత్వం లేని వారికి పని చేసే అర్హత లేదని,డాన్స్ వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న డాన్స్ మాస్టర్ లకు తమ వంతు సహకారంఉండాలని,పాఠశాల యాజమాన్యాన్ని కోరడమైనది. తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియే షన్ స్టేట్ బాడీ ద్వారా గణేష్,భాను,శేఖర్ మాస్టర్లనుమిర్యాలగూడకు ఆహ్వానించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లాలోని వివిధ మండలాల డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.

## పివిరావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడిగా సాలె రామారావు (చంటి)

కోదాడ టౌన్, మే 6 (ప్రజా జ్యోతి): తెలంగాణ పివి రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడిగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సాలే రామారావుని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని ఇట్టి





నియామక పత్రాన్ని పివి రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ అందించారని నూతన రాష్ట్ర అధ్యక్షుడు సాలె రామారావు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు మరియు లక్ష్మల్ల నరసింహ మౌర్య . ఎం. మేఘ రాజు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సాలే రామారావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో మాలలను ఆర్థికంగా రాజకీయంగా చదువు ఉద్యోగ ఉపాధిలో అణగదొక్కే విధంగా రెండు ప్రభుత్వాలు ఏకపక్షంగా ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కమిటీలను పూర్తి చేసి ప్రతి గ్రామానికి మాలల యొక్క ఆశయం కోసం స్వర్గీయ పీవీ రావు గారి విధానంలోనే మాలల పక్షాన పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## చింతలపాలెంలో సమ్మర్ క్యాంప్

### విద్యార్థులకు ఉచిత శిక్షణ

చింతలపాలెం, మే 6 (ప్రజా జ్యోతి) : వేసవి సెలవుల్లో విద్యార్థులు సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7 నుండి 23వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు జరిగే ఈ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, క్రాఫ్ట్, డాన్స్ వంటి విభాగాల్లో నిపుణులతో ఉచితంగా శిక్షణ కల్పించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు చేరాలనుకునే విద్యార్థులు కూడా ఈ శిక్షణ లో పాల్గొనవచ్చని. ఈ అవకాశాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు. ఈ సమ్మర్ క్యాంపు ద్వారా విద్యార్థుల సృజనాత్మకత పెంపొందించుకోవచ్చని అన్నారు.



## లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, మే 06,(ప్రజాజ్యోతి): సిఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి ఆసరా గా నిలుస్తుందన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే



బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ). మంగళవారం పట్టణం లోని స్థానిక క్యాంపు కార్యాలయం లోమిర్యాలగూడ మండల సుబ్బారెడ్డి గూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారుడు చక్రాల అశోక్ కు 27 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్రెడి బుచ్చిరెడ్డి,ఉపాధ్యక్షుడు తిప్పన రవీందర్ రెడ్డి, మంద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

నడిగూడెం ,మే 6, ప్రజా జ్యోతి: నడిగూడెంలో నిర్వహిస్తున్న సమ్మర్ కబడ్డీ శిక్షణలో శిక్షణ పొందుతున్న 30 మంది క్రీడాకారులకు గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కీర్తిశేషులు ఎలక నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటరెడ్డి టీచర్ పదివేల రూపాయల విలువగల క్రీడా దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోచ్ పల్లపు నాగేశ్వరావు పిడిలు మేరజ్,రియాజ్ ఇంతియాజ్,ప్రదీప్ ఆశ కార్యకర్త సునీత, క్రీడాకారులు కరుణాకర్, సాయి, మల్లీ పాల్గొన్నారు.



## భూ భారతి చట్టం ప్రకారం భూ సర్వే చేసి పూర్తి వివరాలను సేకరించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 6.** మంగళవారం లింగంపేట్ మండలం నల్లమడుగు, ముంబాజీపేట గ్రామంలో భూ భారతి సర్వే టీమ్ లు క్షేత్ర పర్యటన చేసి సర్వే భూ వివరాలు, పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న వాటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం ప్రకారం సాగు చేస్తున్న భూముల వివరాలు, ఎన్ని సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారు, సర్వే నెంబర్, భూ విస్తీర్ణం, సాగు చేస్తున్న రైతుల సంఖ్య, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతమా లేక పట్టా భూమా అనే వివరాలు అటవీ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేయాలని సూచించారు. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూ వివరాలను సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. చట్టం ప్రకారం భూముల వివరాలు సేకరించి ఎలాంటి సమస్యలకు తావులేనట్లయితే పట్టా లకు సిఫారసు చేయాలని సూచించారు. అనంతరం లింగంపేట్ మండలం భవానీపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ సందర్శించి, కొనుగోళ్ల వివరాలు, రైతుల వివరాలు, కేంద్రాల్లో వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, రెవిన్యూ, పౌరసరఫరాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో ఎల్‌విఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

– సందడి చేసిన నటి నేహా శెట్టి – కస్టమర్లే మా దేవుళ్ళు యజమాని ప్రసాద్






**ఆర్మూర్, 06 మేఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని లోని మామిడిపల్లి చౌరస్తాలో ఎల్.వి.ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ నటి నేహా శెట్టి,( డీజే టిల్లు ఫెమ్) తో కలిసి ఎల్వీఆర్ షాపింగ్ మాల్ యజమాని ప్రసాద్, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి బాబా గౌడ్,ఆర్మూర్ మాజి మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్,పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీగా వచ్చి వస్త్రాలను కొనుగోలు చేశారు. సినిమా హీరోయిన్ ని చూసి కేరింతలు కొడుతూ చిందులు వేశారు. ఆర్మూర్ ప్రాంత ప్రజలకు అన్ని రకాల బట్టలు అందుబాటులో ఉంటాయని ఎల్వీఆర్ యజమాన్యం తెలిపింది ప్రజల కు కొత్త మోడల్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## సమ్మర్ కోచింగ్ ను వినియోగించుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్





**రామారెడ్డి, ప్రజా జ్యోతి (మే 6)** కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ కామారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో (10) సమ్మర్ కోచింగ్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుంది. అందులో బాగంగా మంగళవారం రామారెడ్డి లో ఫుట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సందర్శించడం జరిగింది. ఇట్టి సమ్మర్ క్యాంపులో (34) బాలబాలికలు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. జిల్లా యువజన, క్రీడాల శాఖ అధికారి మాట్లాడుతూ ఇట్టి క్యాంపును (14) సంవత్సరాల లోపు బాల బాలికలు ప్రతి ఒక్కరు సద్వినియోగం పరచుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి కి ఎదుగాలి అని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కె.ఎస్ జగన్నాథం మండల స్పెషల్ ఆఫీసర్ సంజయ్ కుమార్ తహసిల్దార్ ఉమలత, ఎం.పీ.డీ.వో తిరుపతి రెడ్డి, ఎం.ఈ.ఓ ఆనంద్ రావు, స్థానిక ఎస్సై లు, ఆర్ ఐ క్రాంతి కుమార్, పీఈటి బోల్లని శ్రీనివాస్,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలి

– డాక్టర్ సురేష్



**రామారెడ్డి ప్రజా జ్యోతి (మే 6)** రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ చిన్నతనంలో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరం అంతే కాకుండా పెళ్లిళ్లు చేయడానికి సహకరించిన వారిపై కూడా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతేగాక మేజర్ కానీ చిన్నపిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన చాలా ఇబ్బందులు తలెత్తుతాయని ఇలాంటి విషయాలు జరిగినట్లయితే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని మాట్లాడారు. తదుపరి వేసవి కాలం సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయి కాబట్టి అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని అలర్ట్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సురేష్, ఏఎన్ఎం లు, రమ్య, సూపర్వైజర్ జానకమ్మ, ఆశ వర్కర్లు, హెూమియోపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేడు బీబీపేటలో శ్రీ వాసవి కన్యక

## పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 6.** కామారెడ్డి జిల్లా బిబిపేటలో గ్రామంలో శ్రీ నగరేశ్వర దేవాలయంలో ప్రతిష్టించబడిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల సందర్భంగా ఉదయం 8 గంటలకు మార్కండేయ మందిరం నుండి కలుశాలతో ఊరేగింపు,10 గంటల నుండి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరుపబడును, 12 గంటలకు అమ్మవారికి అభిషేకం తీర్థప్రసాదాలు, సాయంత్రం 5:30 గంటలకు బిబిపేట గ్రామ వీధుల గుండా ఊరేగింపు జరుపబడునని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బా యాదగిరి , సలహాదారులు బాశెట్టి నాగేశ్వర్ తెలిపారు.

## ప్రాణహిత చేవెళ్ల నిధులు కేటాయింపు హర్షనీయ

– జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి మే 6 (ప్రజా జ్యోతి)** ప్రాణహిత చేవెళ్ల నిధుల కేటాయింపుకు కృషి చేసిన భగీరథుడు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి మంగళవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్



లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మిషన్ భగీరథ నీటిని మల్లన్న గుట్ట, కామారెడ్డికి తరలించిన ఘనత షబ్బీర్ అలికే దక్కుతుందని పేర్కొన్నారు. ప్రాణహిత చేవెల్లకు రూ 23. 15 కోట్లు నిధులు మంజూరు చేయించిన రైతు పక్షపాతి షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు.

పది పరీక్షలో ప్రతిభ

## చూపిన విద్యార్థికి ఘన సన్మానం

– నా రెడ్డి మోహన్ రెడ్డి




**రామారెడ్డి ప్రజా జ్యోతి (మే6)** ప్రతిభ చూపిన విద్యార్థినికి సన్మానం చేశారు.పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 596 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన నిమ్మ అంచిత ను మంగళవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి పలువురితో కలిసి కామారెడ్డిలో సన్మానించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మంచి చదువులు చదివి, ఉన్నత స్థానంలో స్థిరపడాలని, తల్లిదండ్రులకు, గురువులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గీ రెడ్డి మహేందర్ రెడ్డి, నరాల శ్రీనివాస్ రెడ్డి, రగోతం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాలబైరవ స్వామికి

## 108 రకాల స్వీట్‌లతో అభిషేకం

– ప్రత్యేకంగా స్వామివారికి స్వీట్లతో అభిషేకం



**రామారెడ్డి, మే6 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోనీ



ఇసనపల్లి,రామారెడ్డి ఉభయ గ్రామాలలో కొలువైన దక్షిణ కాశీగా పిలువబడే అత్యంత పుణ్యక్షేత్రం భక్తుల పాలిట కొలిచిన వారికి కొంగు బంగారం అలాంటి స్వామివారికి మంగళవారం సందర్భంగా సింధూర పూజలు నిర్వహించి ప్రత్యేకంగా స్వామివారికి 108 రకాల స్వీట్ లతో అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కాలభైరవ స్వామి టెంపుల్ చైర్మన్ గంజి సతీష్ గుప్తా,బిఆర్ఎస్ నాయకులు,ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఆలయ ఈవో బుర్ల ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ సిబ్బంది నాగరాజు,భారత్ ,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగనాథ్‌పల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహణ





**పెద్ద కొడప్ గల్, (ప్రజా జ్యోతి) మే 06:** పెద్ద కొడప్ గల్ మండల కేంద్రంలోని జగన్నాథ్ పల్లి గ్రామంలో మంగళవారం రోజున ఉదయం 7:00 గంటలకు బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కవిత ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ పశువుల సాధారణ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకొని గొర్రెలు, మేకలు, పశువులకి రోగాలు, కీళ్ల నొప్పులు వంటి సమస్యలను రాకుండా వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా వ్యాధి నిరోధక టీకాలు వేయడం, మరియు పేగులో ఉన్న పురుగులు తొలగించేందుకు డి-వార్మింగ్ మందులు వాడాలి అని రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొడప్ గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మరియు బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగనాథ్ పటేల్, సాయిని అశోక్, దేవకతే శ్రీహరి, లక్ష్మీ రాజేశ్వర్, నరహరి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంజీవ్, మోహన్, బన్సీలాల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ సెక్రటరీ రాజ్ కుమార్ మరియు పశువైద్యాధికారి మణికుమార్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు



**బాన్సువాడ ( ప్రజా జ్యోతి) మే 06** సిఐటియు నాయకులు ఖలీల్ మున్సిపల్ వర్కర్లు కలిసి బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ కు ఒకరోజు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందనీ ఈనెల 20 తేదీన భారతదేశవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్లు ఒకరోజు సమ్మె చేస్తారని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు సిఐటియు జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ ఈ సమ్మె ముఖ్య ఉద్దేశం బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాల రాస్తుందని దానికి వ్యతిరేకంగా మరియు కనీస వేతనాలు 26000 రూపాయలు ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు నిత్యవసరల ధరలను డీజిల్ ధరలను తగ్గించాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాజ్యాంగంలో లేబర్ కోర్టు యధావిధిగా కొనసాగించాలని భారతదేశ వ్యాప్తంగా మున్సిపల్ వర్కర్లు సమ్మె చేస్తారనీ అదేవిధంగా మున్సిపల్ వర్కర్లు కాకుండా వేరే రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు బిజెపి ప్రభుత్వం అధికారంలో రాక ముందు ఏదైతే హామీలు ఇచ్చిందో ఆ హామీలన్నీ నెరవేరుచాలని ప్రతి కార్మికుడికి కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను సిఐటియు జిల్లా కమిటీ ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో వర్కర్లు బుజ్జిగారి సాయిలు వెంకట్ శివ రాజులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యాలి



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 6:** కామారెడ్డి జిల్లా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీ అనుబంధ సంఘం. ఆధ్వర్యంలో ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ అన్నారు అదేవిధంగా పెరిగిన ధరల కనుగుణంగా మరియు సుప్రీంకోర్టు జీవో ప్రకారం వాటర్ వర్క్స్ శానిటేషన్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ పకడ్బందీగా అమలు చేయాలని ఆయన అన్నారు 20 తేదీన జరిగే సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు .ఎల్. దశరథ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ మున్సిపల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్. మున్సిపల్ కామారెడ్డి అధ్యక్షులు కార్యదర్శి అయాజ్ నర్సింగరావు జి రాజు వై రాజు సాయి రూపేష్ అంబిక శిరీష లక్ష్మి సిఐటియు నాయకులు రాజనర్సు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎన్నికల హామీలను ఎగగొట్టడానికి ప్రయత్నం

– తెలంగాణ ముఖ్యమంత్రిపై మండిపాటు – ఉమ్మడి మాజీ జెడ్పిటిసి పడిగలరాజేశ్వరరావు

– మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి – కాలభైరవ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా



**రామారెడ్డి, ప్రజా జ్యోతి (మే 6)** హామీ లెగ్గొట్టడానికే అధికారులపై సీఎం ప్రవర్తన సరిగా లేదు, అధికారంలోకి రాకముందు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుడా, ప్రజలను మభ్య పెట్టడానికి, హామీలను ఎగ్గొట్టడానికి సోమవారం ప్రభుత్వ ఉద్యోగులపై రుస రుసలాడాడని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం సదాశివ నగర్ లో మాట్లాడారు. బాధ్యతగల పదవిలో ఉన్న ముఖ్యమంత్రి ప్రజల అభ్యున్నతి సంక్షేమానికి పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించే ధోరణితో మాట్లాడడం ఎంతవరకు సమంజసంమన్నారు. ఆనాడే ఆ ఉద్యోగులు అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వానికి భయపడకుండా ఆందోళనలు చేపడితేనే ఈనాడు ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయిన విషయం మర్చిపోవద్దన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాట్లు ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర గొప్పదన్నారు. అప్పటి ఉద్యమ నాయకుడు కేసిఆర్ కు బాసటగా నిలిచి సకలజనుల సమ్మె చేస్తేనే కేంద్రం దిగివచ్చి తెలంగాణ ఇచ్చిందన్నారు ఇప్పటికైనా ఉద్యోగుల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆచరణ సాధ్యం కానీ దొంగ మిలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఖజానా పేరిట ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు ఎగనామం పెట్టాలని చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో రామారెడ్డి మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి, కాలభైరవ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్, యూత్ నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులను ప్రారంభం



**ఎల్లారెడ్డి మే- 6( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మున్సిపాలిటీలోని ఆరోవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ, క్రిస్టియన్ అధ్యక్షులు కరంగుల సుజిత్, ఎల్లారెడ్డి సీఎస్ఐ ప్రెస్ బీట్ ఇంచార్జ్ ఫాదర్ రెవ ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. వార్డుల్లో సీసీ రోడ్డు ఆవశ్యకతను ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకువెళ్లడంతో సీసీరోడ్డు మంజూరు చేశారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బిట్ల సురేందర్, బ్రాహ్మయ్య రత్నం, గజ్జల శివరాములు, రాజా ఎలీషా, జంగం విజయ్, చైతన్య డేవిడ్, జయప్రద, రేవతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుకా మాత అభిషేకం

కొల్చారం (ప్రజాజ్యోతి): ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మతల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని బొజ్జ విజయలక్ష్మి వెంకటరమణ, పద్మ శివ శివాని మురళీకృష్ణ దంపతులు కోరుకున్నారు. అమ్మ ను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల



నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 72 వ మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పద్మ శివ శివాని మురళీకృష్ణ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ కు అభి షేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సం ఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, రాజా గౌడ్, గంగసాని రాజిరెడ్డి, అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, కృష్ణ గౌడ్,ముత్యం అనిల్ ఆరుగొండ వెంకటరమణ, అశోక్, శ్రీధర్,ముత్యం శ్రీను,పోచయ్య, రాయగిరి, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు ఘన స్వాగతం..

- అంగన్వాడి ప్రేయసి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది
- పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

మనోహరాబాద్, మే 06 ( ప్రజా జ్యోతి ): అంగన్వాడీ గ్రాడ్యుయేషన్ ఫంక్షన్ లో పాల్గొన్న మంత్రి సీతక్క మనోహరబాద్ మండల పరిధిలోని శుభం గార్డెన్స్ లో మంగళవారం నాడు అంగన్వాడీ కేంద్రాల గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



హాజరయ్యారు.ముందుగా సీతక్క వేష ధారణలో చిన్నారి మంత్రికి స్వాగతం పలికారు.అనంతరం నృత్యాలు,పోషక ఆహారాలు,వాటర్ బాటిల్స్ పంపిణీ, చేసి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను మంత్రి అందజేశారు.

## శ్రీ దుర్గామాత, ఉరడమ్మ మాతల విగ్రహాల ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభం మహోత్సవం

**పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ ఛైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి**

జహీరాబాద్ మే 06( ప్రజా జ్యోతి న్యూస్): కోహీర్ మండలంలోని చింతల్ ఘట్ గ్రామంలో మంగళవారం శ్రీ దుర్గామాత %ు% ఉరడమ్మ మాతల విగ్రహాల ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ ఛైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ



రాష్ట్ర నాయకులు డా సి౦ద్ ఉజ్వల్ రెడ్డి అనంతరం కార్యక్రమ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంలింగా రెడ్డి, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, మాజీ యం.పి.టి.సి మల్లన్న పాటిల్, అశ్విన్ పాటిల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలో ప్రైవేటీకరణ ఆపాలి, రైల్వే స్టేషన్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్

జహీరాబాద్, మే 06( ప్రజా జ్యోతి న్యూస్ ): కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటీకరణ పూర్తిస్థాయిలో ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాంట్రాక్టు కార్మికులతో పని చేయించుకుంటుందని తక్షణమే రైల్వే




విధానంలో భాగంగా రైల్వేలను కూడా ప్రైవేటు పరం చేస్తూ రైల్వే స్టేషన్లో సదుపాయాలను కల్పించాలని, ప్రయాణికుల భద్రతను పట్టించుకోవాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి కాంట్రాక్టు వర్కర్లను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్స్ చేస్తూ మంగళవారం సిఐటియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జహీరాబాద్ రైల్వే స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీ కరణ చేస్తూ ప్రైవేటు వాళ్లకు అప్పగించే ప్రయత్నంలో భాగంగా రైల్వే ని కూడా ప్రైవేటు పరం చేస్తుందని ప్రయాణికుల భద్రతను గాలికి వదిలి కార్మికులను కూడా పట్టించుకునే స్థితిలో లేదని




ప్రైవేటీ కరణను ఆపాలని డిమాండ్ చేశారు. రైల్వే ప్రమాదాలు ప్రయాణికులపై దృష్టి పెట్టాలని రైల్వే స్టేషన్లలో సౌకర్యాలు మెరుగుపరచాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేటీకరణ పాపలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బక్కన్న లక్ష్మణ్ గుండప్ప మొగలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మనోహరాబాద్, మే 06 ( ప్రజా జ్యోతి ) తేమ శాతం వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు



చేస్తాం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.జిల్లాలోని మనోహరాబాద్ మండలం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన మంగళవారం, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. మనోహరాబాద్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబ డుతున్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తోపాటు తూప్రాన్ ఆర్డీఓ జై చంద్రారెడ్డి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో వెంటవెంటనే వివరాలను



నమోదు చేయాలని సూచించారు.అలాగే తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో గన్ని సంచులు, తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 14న జాతీయ లోక్ అదాలత్

### సీనియర్ సివిల్ జడ్జి కవిత దేవి

జహీరాబాద్, మే 06( ప్రజా జ్యోతి న్యూస్): జూన్ 14 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని స్థానిక కోర్టు ఆవరణలో మీడియా ప్రతినిధులతో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ




చైర్మన్ జి.కవిత దేవి సమావేశమై తగు సూచనలు చేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా రాజీ పడదగ్గ కేసులను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. మీడియా ప్రతినిధులందరు లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. లోక్ ఆదాలత్ ద్వారా కేసు రాజీ చేసుకోవడం ద్వారా సమయాన్ని, డబ్బును ఆదాచేసుకున్నవారావుతారని సూచించారు. బాధితులు, కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. లోక్ అదాలత్ పై ఏ సమాచారం గురించి తెలుసు కోవాలనుకున్న స్థానిక తహసీల్దార్ కార్యాలయాలను గాని, న్యాయ వాదులను గాని, పోలీస్ ఉన్నతదికారులను గాని, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను గాని సంప్రదించవచ్చని తెలిపారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు

### -వ్యవసాయ అధికారి ఝాన్సీ

వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 6: ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుంది.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు.రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్ మరియు భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ రెండు పద్దతులలో చూసుకోవచ్చని,ఒకటి మీ దగ్గరలో ఉన్న మీ సేవ సెంటర్లలో లేదా మీ సంబంధిత ఏఈఓ ఓ వద్ద చేసుకోగలరని ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఝాన్సీతెలిపారు.



## పిడుగుపాటుతో రెండు బర్రెలు మృతి

చిన్నకోడూర్ , మే6 (ప్రజాజ్యోతి): మండలంలోని మెట్లపల్లి గ్రామంలో పిడుగు పాటుకు రెండు బర్రెలు మృతి చెందాయి.సోమవారం రాత్రి ఈదురు గాలులు ఉరుములతో కూడిన



వర్షం కురిసింది. గ్రామానికి చెందిన రైతు బొన్నే చంద్రం యొక్క రెండు బర్రెలు పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాయి. తనకున్న రెండు బర్రెలు మరణించడం, దీంతో రూ.లక్షా యాభై వేల నష్టం వాటిల్లిందని బాధితులు బోరున విలపించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ బాధితులను పరామర్శించి ఓదార్చారు.

## మిస్ వరల్డ్ పోటీలు వెంటనే నిలిపివేయాలి

### దళిత బహుజన పంతు రాష్ట్ర కార్యదర్శి మెట్ల శంకర్

చిన్నకోడూర్ ,మే 6 (ప్రజాజ్యోతి): ఈనెల 10వ తేదీ నుంచి 31 వరకు నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ అందాల పోటీలను నిలిపివేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగంలో స్త్రీలను ఆటబొమ్మలుగా చూడడం సిగ్గుచేటన్నారు.మహిళలు అన్ని రంగాలలో ముందుకెళ్తున్న పరిస్థితులలో వారిని మిస్ వరల్డ్ పోటీ పేరు మీద స్త్రీలను ఆట బొమ్మలుగా మారుస్తున్నారని, దానికి ప్రభుత్వం వంత పాడటం సిగ్గుచేటని ఆయన అన్నారు. దేశంలో స్త్రీలను గౌరవ ప్రదమైన దృష్టితో చూడాలే తప్ప కించపరిచే విధంగా చూసి అందాలపోటీల పేరుమీద ఆట బొమ్మలుగా మారుస్తున్నారని ఇప్పటికే సినిమా రంగంలో స్త్రీని ఒక వస్తువుగా చూస్తున్నారని. ఆయనఅభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. డిబిఎఫ్ నాయకులు మల్లేశం ,తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.




## భావ ప్రకటన స్వేచ్ఛతో పాటు జవాబుదారితనం పెరగాలి

- రాజకీయ నాయకులు విచక్షణ రహిత జర్నలిజాన్ని ప్రోత్సహించవద్దు
- సమాజ ఆదరణ లేనప్పుడు ఏదైనా విఫలం చెందడం ఖాయం
- సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత కె. శ్రీనివాస్
- నాడు తులసి వనంలో గంజాయి మొక్కలుంటే నేడు గంజాయి వనంలో తులసి మొక్కలున్నాయి
- మీడియా అంటే తెలియని వారిని జర్నలిస్టులుగా గుర్తించవద్దు
- భవిష్యత్తులో ఏఐతో పెను ప్రమాదం
- టీయూడబ్ల్యూజె(ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరహత్ అలీ
- ములుగులో అట్టహాసంగా రౌండ్ టేబుల్ సమావేశం
- హాజరైన అధికారులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు

జగదేవపూర్, మే 05(ప్రజాజ్యోతి): మీడియాలో భావ ప్రకటన స్వేచ్ఛ తో పాటు జవాబుదారీతనం పెరగాలని సీనియర్ సంపాదకులు, కవి, రచయిత కె శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో గజ్వేల్ ప్రెస్ క్లబ్ 25 ఏళ్ల వేడుకల సందర్భంగా 'జర్నలిజం గతం-వర్తమానం-భవిష్యత్తు' అనే అంశంపై రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కృపాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరాహత్ అలీతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రధాన మీడియాలో, సోషల్ మీడియాలో భావ ప్రకటన స్వేచ్ఛతో పాటు జవాబుదారితనం పెరగాలని, జవాబుదారీతనం లేకపోవడంతో విచ్చలవిడితనం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సోషల్, డిజిటల్ మీడియా దారి తప్పకుండా ఉండాలంటే ప్రధాన మీడియా వాటికి







ఆదర్శంగా నిలవాలని సూచించారు. గతంలో ప్రింట్ జర్నలిజంలో వడపోత ప్రక్రియ ఉండేదని, ప్రస్తుతం ఎవరికి నచ్చినట్లుగా వారు ఏది పడితే అది మాట్లాడుతున్నారని అన్నారు. కొత్తగా మీడియాలోకి వచ్చే వారికి ఎటువంటి హద్దులు లేవని, స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ఇష్టానుసారంగా మీడియాలను వాడుతున్నారన్నారు. రాజకీయ పార్టీలు విచక్షణ రహిత జర్నలిజాన్ని ప్రోత్సహించవద్దని కోరారు. అనంతరం మీడియా పరిస్థితి పూర్తిస్థాయిలో దెబ్బతిన్నదని స్మార్ట్ ఫోన్లో వార్తలను చూడడం మొదలు పెట్టారన్నారు. స్మార్ట్ ఫోన్ లో వార్తలను ఎంజాయ్ చేస్తున్న క్రమంలో పాఠకుడు తన అభిప్రాయాన్ని తెలియజేసే హక్కు సోషల్ మీడియాలో ఉందని అన్నారు. కొత్తతరం, పాతతరం ఏదైనా ప్రజలకు ఉపయోగపడేదాన్ని తీసుకోవాలని, గతంలో 200 నుంచి 300 చిన్న పత్రికలు ఉండేవని , ప్రస్తుతం 500 నుంచి 600లకు చిన్న పేపర్ల సంఖ్య పెరిగిందని, కానీ సోషల్ మీడియాను రాజకీయ పార్టీలు వాడటం వల్ల మీడియాలో దుర్భాష పెరిగిపోయిందన్నారు. ఆధారం లేకుండా ఎలాంటి న్యూస్ రాయకుండా చూడాలని, జర్నలిస్టు సంఘాలు చిన్న పేపర్లు, పెద్ద పేపర్లు అని చూడకుండా అందరిని ఏక తాటిపైకి తెచ్చి మీడియాలో వస్తున్న వివరీత ధోరణికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. నిబద్ధత కలిగిన స్వతంత్ర జర్నలిస్టులు ఉన్నారని, వారు తమ ఛానల్ ద్వారా ఎన్నో విషయాలను వెలికితీస్తున్నారన్నారు. సోషల్ మీడియా కు చట్టబద్ధత కల్పించే దిశగా జర్నలిస్టు సంఘాలు కృషి చేయాలని కోరారు. చెడు ఎప్పుడు ఉ ండదని... సమాజం ఆదరణ లేనప్పుడు ఎవరైనా విఫలం చెందడం ఖాయమన్నారు. సామాజిక స్పృహతో జనం పక్షాన నిలబడి పనిచేస్తున్న గజ్వేల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులను ఆయన అభినందించారు.

- అల్లరి మూకల కట్టడికి ప్రజలు, రాజకీయ నాయకులు కంకణబద్ధులు కావాలి

జర్నలిజం పేరుతో కొన్ని అల్లరి మూకలు చేస్తున్న ఆగడాల కట్టడికి ప్రజలు, రాజకీయ నాయకులు కంకణబద్ధులు కావాలని టియుడబ్ల్యూజె(ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరహత్ అలీ పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాడు తులసివనం లాంటి జర్నలిజంలో అక్కడక్కడా గంజాయి మొక్కలుండే నకిలీలు ఉంటే .. నేడు గంజాయి వనంలో తులసి మొక్కల రూపంలో అక్కడక్కడ నికార్సయిన జర్నలిస్టులను వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా, సమాజం పట్ల కనీస అవగాహన లేని వారిని జర్నలిస్టులుగా గుర్తించవద్దన్నారు. రాజకీయ నాయకులకు, అధికారులకు, ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అక్షర జ్ఞానం లేని వారు.. అల్లరి మూకలు మీడియా పేరు చెప్పుకొని ఇష్టారీతిన బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్న విషయాలు తమ దృష్టికి వచ్చాయని, వారికి ప్రజా కోర్టులోనే గుణపాఠం చెప్పాలన్నారు. భవిష్యత్తులో ఏఐతో పెను ప్రమాదం పొంచి ఉందని, ఏఐ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజల్లో నిలదీసే చైతన్యం వచ్చినప్పుడే నకిలీలు ఆగడాలను అరికట్టగలమని అన్నారు. ఎన్నో స్ఫూర్తి దాయక కార్యక్రమాలతో జిల్లాకే గజ్వేల్ ప్రెస్ క్లబ్ స్ఫూర్తిని నింపిందని, గజ్వేల్ ప్రెస్ క్లబ్ స్ఫూర్తితోనే తాము జర్నలిజం వృత్తిలోకి ప్రవేశించినట్లు టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి తెలిపారు.

ప్రస్తుత చర్చనీయాంశమైన అంశంపై గజ్వేల్ ప్రెస్ క్లబ్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం శుభపరిణామం అని, ఈ స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లం, తాడెం నర్సింలు, జగదీశ్వర్, డీసీసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి చైర్మన్ విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ జహంగీర్, నాయకులు దేవేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, కొట్టాల గణేష్, కొన్యాల బాల్ రెడ్డి, కుంట్ల లక్ష్మారెడ్డి, కుక్కల బాబుగౌడ్, ములుగు ఎంపీడీవో స్వర్ణకుమారి, తహసీల్దార్ ఆరిఫా, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, జర్నలిస్టులు సురేందర్, ఎల్లారెడ్డి, యాదగిరి, మధుసూదన్ రెడ్డి, కిరణ్, జుబేర్ పాషా, వెంకటేశం, కుక్కల నరేష్, అర్జున్ గౌడ్, బాపు రెడ్డి, బాల్ రెడ్డి, కడపల్ల నరసింహారెడ్డి, కడపల్ల కృష్ణారెడ్డి, అంబేద్కర్ సంఘం, ప్రజా సంఘాల నాయకులు, దాదాపు 350 మంది ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల స్ప్రింగ్ వ్యాలీలో సుమారు రూ.80 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ గారితో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో దశల వారిగా సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీవాసులు సహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,పద్మారావు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మల్లేష్, స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి చౌదరి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్, జనరల్ సెక్రటరీ చైతన్య, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజేష్, అడ్వైసరీ వైభవ్, శ్రీనివాస్, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి ప్రియా, రమణి, సమీర, స్ప్రింగ్ వ్యాలీ సొసైటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌లోను డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి, మే 06 (ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమంత్ భోర్ఖడే ఐఏఎస్ ని, డిప్యూటీ కమీషనర్ వి ప్రశాంతి ఎల్.ఎల్.బి, ఎంబీఏ ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబొకే ఇచ్చి సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌తో చర్చించామని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయనతెలిపారు.

## అన్యాయం జరిగిన కార్మికులకు అండగా నిలుస్తా

• బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కూకట్ పల్లి, మే 06 (ప్రజాజ్యోతి) : ఏ కార్మికునికి అన్యాయం జరిగిన వారికి అండగా నిలుస్తానని బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని"ఎస్‌వి ఎస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియా షాపూర్ నగర్" కంపెనీ లో నరేష్ అనే కార్మికుడు కంపెనీలో గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పనిచేస్తున్నాడు. కంపెనీ యజమాన్యం నరేష్ అనే కార్మికునికి గత మార్చి నెల మొత్తం వేతనం, ఏప్రిల్ 15 రోజుల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో విధులకు వెళ్లడం లేదు. మార్చ్ నెల, ఏప్రిల్ 15 రోజుల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ మేనేజ్ మెంట్ ను అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు నరేష్ కు రావాల్సిన మార్చ్ ఒక నెల15 రోజుల నెల వేత్తనం ఇప్పించాడు. కార్మికుడు నరేష్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్ సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) : శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని కమల ప్రసన్న నగర్ కాలనీలో జిహెచ్ఎంసి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు అధికారులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ కమల ప్రసన్న నగర్ రోడ్ నెంబర్ 12, 13 లలో సివరేజ్ లైన్ లో చిన్నవిగా ఉండడం తరచుగా వారానికి ఒకసారి మురుగునీరు రోడ్డుపైకి రావడం మాన్యువల్స్ క్లీన్ చేయడం జరుగుతుందని, కొత్తగా వన్ ఫీట్ లైను వేయవలసి ఉన్నది కావున మంజూరు చేయించి వీలైనంత తొందరగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని అన్నారు. అలాగే సిమెంట్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని కాంట్రాక్టర్ తో మాట్లాడి వీలైనంత తొందరగా ప్రజలకు ఇబ్బంది లేకుండా వేయించాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %ఇ% ఎస్ బి మేనేజర్ ప్రియాంక జిహెచ్ఎంసి నిఖిల్, కాలనీ అధ్యక్షులు శేఖర్, రాఘవులు, ఆంజనేయులు, రాజు, శ్రీశైలం గౌడ్, రాము, తిరుపతి, బండప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రేశంలో అక్రమాల పాలకత్వం!

- నవ్య, పియన్ ర్ కాలనీలో అనుమతుల్లేని భారీ కట్టడాలు
- పంచాయతీ అధికారుల మౌన సాక్షిగా భారీ నిర్మాణాల పర్వం
- నోటీసుల పేరిట కాలయాపన
- కట్టడాల మీద చర్యలు జిరాక్సు కాపీల్లోనే
- తూతుమంత్రంగా కూల్చివేతలు మామూళ్ల మత్తులో పంచాయతీ అధికారులు





పటాన్ చెరు/ప్రజాజ్యోతి (మే06) : ఇంద్రేశం గ్రామ పంచాయతీ పరిధిలోని నవ్య,పి యన్ ర్ కాలనీలో నిర్మాణాల పేరుతో అక్రమాల నిర్మాణాల ఊచకోత సాగుతోంది. అనుమతులు లేకుండా భారీ బహుళ అంతస్తుల భవనాలు బూడిద రాళ్ల మాదిరిగా ఎదుగుతున్నాయి. అధికారులు మామూలు మత్తులో ఉన్నారా? లేక వారి మౌనం వ్యాపార వర్గాలకు వరమైందా?

**ప్రధాన కథనం :** ఇంద్రేశం పంచాయతీ పరిధిలో హస్తప్రయోగాల నిర్మాణాల విస్తృతి కొనసాగుతోంది. ముఖ్యంగా నవ్య,పి యన్ ర్ కాలనీ పరిసరాల్లో అనుమతుల్లేని కట్టడాలు రికార్డు స్థాయిలో కనిపిస్తున్నాయి. ఈ కాలనీలో ఇప్పటివరకు దాదాపు 30 కి పైగా బహుళ అంతస్తుల భవనాలు ఎటువంటి అధికార అనుమతులు లేకుండానే నిర్మాణ దశకు చేరుకున్నాయని స్థానికుల వాదన. "ప్లాన్‌ను ఆమోదించని పంచాయతీ అధికారుల కు వీటిపై చర్య తీసుకునే ధైర్యం ఎందుకు లేదు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు మాత్రం నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయంలో వేసిన ఒక బోర్డుపై "అక్రమ కట్టడాలు తగిన చర్యలకు లోనవుతాయి" అన్న హెచ్చరిక మాత్రమే కనిపిస్తోంది. కానీ భవనాలు మాత్రం అంతే వేగంగా పైకెక్కుతున్నాయి.

**గోరంత అనుమతులకు, కొండంత నిర్మాణాలు? :** ఈ నిర్మాణాల కోసం తీసుకున్న అనుమతులు గోరంతలైతే, నిర్మాణాలు కొండంతలుగా ఎదుగుతున్నాయి. 300 గజాల లోపు అనుమతులు తీసుకొని 600 గజాల ల్లో కట్టడాలను పుట్టించిన ఉదాహరణలు ఉండగా, ఒక్కొక్క భవనానికి ఐదు నుంచి ఏడు అంతస్తుల దాకా పనులు పూర్తయిపోయాయి.

**మామూళ్ల మత్తులో అధికారులు? :** అధికారుల నిర్లక్ష్యం వెనుక మామూలు వ్యవహారాల ప్రభావం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "నిర్మాణాలు ఎందుకు ఆపడం లేదు?" అనే ప్రశ్నకు "నోటీసులిచ్చాం", "తదుపరి చర్యలపై ఆలోచిస్తున్నాం" అనే జవాబులే వాస్తవికతను ప్రతిబింబించడం లేదు. అక్కడి పరిస్థితులు చూస్తే, అధికారుల మౌనం అక్రమాలకే ఆధారం అన్నట్టుంది.

**ప్రభుత్వ నిబంధనలకే తలకిందులా? :** ఇల్లు కట్టాలంటే అనేక నిబంధనలు, ప్రణాళికలు, పర్మిషన్ లు అవసరం. కానీ ఇంద్రేశంలో ఆ నిబంధనలు ఏవీ పనిచేయడం లేదు. నెగ్గుతున్న భవనాలు మాత్రం పంచాయతీ అధికారుల నిర్లక్ష్యాన్ని బయటపెడుతున్నాయి.

**స్థానికుల ఆందోళన :** అక్రమ నిర్మాణాలతో నీటి సరఫరా, మురికి నీరు వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతోందని నివాసితులు చెబుతున్నారు. "రేపటి పరిస్థితిని ఊహించుకుంటేనే భయం వేస్తోంది" అని నివాసితుల్లో ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు.

**న్యాయ స్తానం ఆదేశాలు ఇచ్చిన.....:** తెలంగాణ హై కోర్టు ఇప్పటికే అక్రమ నిర్మాణాలను ఉపేక్షించకండి,300 గజాల లోపు జిహెచ్ఎంసి నుండి మొదటి రెండు అంతస్తుల వరకు అనుమతులు తీసుకొని అలాంటిది ఆరువందల నుంచి ఏడు వందల గజలల్లో ఐదు నుంచి ఆరు అంతస్తులు నిర్మిస్తున్నా అధికార యంత్రాంగం ఏంచేస్తున్నది అని హై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే ఆ అక్రమ నిర్మాణాల ను సీజ్ చెయ్యాలని అధికారులను ఆదేశించింది,హై కోర్టు ఇచ్చిన తీర్పు ఇంద్రేశం లో అమలు కాదా అని అధికారుల పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల స్పందన కొరవడేనా? :** ఈ అక్రమాలపై పంచాయతీ కార్యదర్శిని ప్రజాజ్యోతి ప్రతినిధి సంప్రదించగా, "మేము నోటీసులు జారీ చేశాం. త్వరలో చర్యలు తీసుకుంటాం" అని మాత్రమే చెప్పారు. కానీ ఇప్పటికే నిర్మాణాలు పూర్తికావడమే కాక, కొన్నింటిలో నివాసాలు కూడా మొదలయ్యాయి.

చివరికి... ఇంద్రేశంలో జరగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు తక్షణం దృష్టి పెట్టాలి. లేదంటే రేపటి నగరాభివృద్ధి ప్రణాళికలకు ఇవి పెద్ద అడ్డంకిగా మారనున్నాయి. పంచాయతీ స్థాయిలోనే నియంత్రించాల్సిన అక్రమాలు, ఇంకా పెరిగితే పరిపాలనా పతనం తప్పదు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# ప్రేమ పేరుతో వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్య



అబ్దుల్లాపూర్ మెట్టు మే 06 (ప్రజా జ్యోతి) : ప్రేమ పేరుతో వెంటబడి వేధింపులకు గురిచేసి ఓ బాలిక ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇందుకు సంబంధించిన వివరాలను హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రంగనాయకుల గుట్టకు చెందిన కనిగిరి తిరుపతమ్మ విజయ్ దంపతులు, వీరికి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు సంతానం. రెండవ కూతురైన మీనాక్షి (14) హయత్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో 9 తరగతి విద్యనభ్యసిస్తుంది.ఈ క్రమంలో గత ఆరు నెలల క్రితం మీనాక్షి తమ పెంపుడు కుక్కను తీసుకొని వాకింగ్ కోసం వాళ్ళ ఇంటి ఎదురుగా ఉన్నపార్కులోకి వెళ్ళింది. అదే కాలనీకి చెందిన భానుబోతు రోహిత్ మీనాక్షి వద్దకు వచ్చి తలను ప్రేమిస్తున్నాను అంటూ చెప్పాడు. వెంటనే అక్కడి నుండి ఇంటికి వచ్చిన మీనాక్షి జరిగిన విషయాన్ని తన తండ్రి కి చెప్పింది. దీంతో మీనాక్షి తండ్రి విజయ్ రోహిత్ తండ్రి స్వామి తో మాట్లాడేందుకు తన సోదరుడు మొగులయ్యను వెంటబెట్టుకుని స్వామి ఇంటికి వెళ్లి మీ కుమారుడు ప్రేమ పేరుతో తన కూతురు వెంట పడుతున్నాడని చెప్పాడు. దీంతో స్వామి తన కొడుకును మందలించి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూసుకుంటానని తెలిపాడు. మళ్లీ కొన్ని రోజులకు రోహిత్ తన సోదరుడు నూతన్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా మీనాక్షి ఇన్స్టాగ్రామ్ అకౌంట్‌కి తరచుగా వీడియో కాల్స్, మెసేజ్‌లు చేయడం జరుగుతుంది. ఈ విషయం మీనాక్షి తండ్రికి తెలియడంతో స్వామికి ఫోన్ చేసి మీ కుమారుడు నా కూతురు జోలికి రాకుండా గట్టిగా మన్నించమని చెప్పగా తాను ఊర్లో ఉన్నానని వచ్చిన తర్వాత మాట్లాడతానని చెప్పాడు. అయినా కూడా స్వామి తన కుమారుడితో మీనాక్షి విషయం గురించి మాట్లాడలేదు. ఇదిలా ఉండగా ఈనెల 4న ఆదివారం రోజు మధ్యాహ్నం సమయంలో ఇన్స్టాగ్రామ్ నుండి మీనాక్షి ఇన్స్టాగ్రామ్ కు ఐ లవ్ యు టూ అంటూ మెసేజ్ పంపించాడు.ఈ విషయం విజయ్ స్వామికి చెప్పగా ఆ ఎకౌంటు తన కుమారుడిది కాదని వేరే వాళ్ళది అయ్యి ఉండవచ్చునని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. అదే రోజు సాయంత్రం మీనాక్షి తల్లిదండ్రులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. విజయ్ వాళ్ళ బావమ్మర్ది భార్య మృతి చెందడంతో మీనాక్షి తల్లిదండ్రులు మహబూబ్నగర్ మానాజీపేటకు అదే రోజు రాత్రి తమ పిల్లల్ని ఇంటి దగ్గర వదిలి వెళ్లిపోయారు.తిరిగి సోమవారం రాత్రి 11 గంటలకు తల్లిదండ్రులు ఇంటికి చేరుకోగా మీనాక్షి ఏడుస్తూ రోహిత్ మళ్లీ ఇంటి దగ్గరకు వచ్చి తనను ప్రేమించమని లేని పక్షంలో నీ అంతు చూస్తా అంటూ బెదిరించి వెళ్లాడని తల్లిదండ్రులకు చెప్పింది. ఇప్పటికే రాత్రి అయింది రేపు ఉదయం మేము వెళ్లి మాట్లాడుతాం అని మీనాక్షికి సర్ది చెప్పి పడుకున్నారు. మంగళవారం తెల్లవారుజాము 4:30 గంటల సమయంలో నల్ల నీరు వస్తుందేమోనని మీనాక్షి తల్లి లేచి చూడగా వారి ఇంటిలో గల కిరాణం షాపులో రేకుల క్రింద ఇనుప రాడ్డుకు చున్నీతో ఉరి వేసుకుని కనిపించింది. వెంటనే తన భర్తకు ఈ విషయాన్ని చెప్పగా అక్కడకు వచ్చి చూడగా అప్పటికే మీనాక్షి మృతి చెందింది. మీనాక్షి తల్లిదండ్రులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని గత కొంతకాలంగా రోహిత్ తమ కూతురు వెంట ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని, చివరకు తన కూతురు ఆత్మహత్యకు ప్రేరేపించేలా వేధింపులకు పాల్పడ్డాడని తన కూతురు మృతికి కారణమైన రోహిత్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ధైర్యంగా ప్రజల ముందుంచిన ముఖ్యమంత్రి అభినందనీయుడు

- రేవంత్ రెడ్డి మాటలలో ఆవేదనని వాస్తవ పరిస్థితిని ఉద్యోగ సంఘాలు, తెలంగాణ ప్రజలు గ్రహించాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదనని వాస్తవ పరిస్థితిని ఉద్యోగ సంఘాలు, తెలంగాణ ప్రజలు గ్రహించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిదులు డా. సత్యం శ్రీరంగం, బెల్లయ్య నాయక్ (గిరిజన కార్పొరేషన్ చైర్మన్) హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బిఆర్ఎస్ కొత్త కుట్రలు, అప్పుడు విద్యార్థులను రెచ్చగొట్టారు, తరువాత రైతులను రెచ్చగొట్టారు, పనిచేయకుండా ఐఏఎస్ లను రెచ్చగొట్టారు, కొత్తగా ఇప్పుడు ఆర్టీసీ కార్మికులను, ఉద్యోగ సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించేలా పావులు కదుపుతున్నారు. ఒకవైపు ఆర్టీసీ స్ట్రైక్ చేయడానికి ప్రభుత్వానికి నోటీస్ లు ఇచ్చారు. అదే సమయంలో ఉద్యోగ సంఘాలు తాము స్ట్రైక్ కు వెళ్తాం అని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. ఈరోజు వాళ్లతో చర్చలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉంది. వచ్చే ఆదాయం జీతాలకు పథకాలకు సరిపోవడం లేదు బయట అప్పు పుట్టడం లేదు. వాస్తవాలు లెక్కలు, ఆదాయం ముందు పెట్టీ మీరే నిర్ణయించండి. నేను ఏ పథకం ఆపాలి..మీరే చెప్పండి..మీరు ఉద్యమం చేయాలి అనుకొంటే అది ప్రజలమీదనే అని తేల్చి చెప్పాడు. గతం లో కెసిఆర్ ప్రభుత్వంలో మాట్లాడే ధైర్యం ఎన్నడు ఉద్యోగసంఘులు చేయలేదు.. కెసిఆర్ చెప్పిన ప్రతిదానికి తల ఊపడం తప్ప మరో ఆప్షన్ ఉండేది కాదు, జీతాలు 15 తారీకు ఇచ్చిన అడిగే ధైర్యం లేదు, ఒక విధంగా చెప్పాలి అంటే ఉద్యోగస్తుల ను కెసిఆర్ గౌరవంగా ఎన్నడు చూడలేదు, ఉద్యోగ సంఘాల నేతల తోకలు కత్తిరించి, వాళ్ళ జుట్టు గుప్పెట్లో పెట్టుకొన్నాడు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెచేసి ఎంతో మంది కి నెలల తరబడి జీతాలు లేక మరణిస్తే కూడా కెసిఆర్ పట్టించుకోలేదు. ఆర్టీసీ మేఘ కృష్ణారెడ్డి కి కట్టపెట్టడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. ఎలక్ట్రిక్ బస్ ల కొనుగోళ్లు జరిగిపోయాయి. ఉద్యోగస్తులు బలవంతం చేసి వాలంటరీ రిటైర్మెంట్ కు బలవంతం చేశారు. ఉద్యోగస్తులకు ఎవరూ ఊహించని జీతాలు వస్తూనే ఉన్నాయి. కానీ ఇంకా అసంతృప్తి ఎందుకు..?ప్రభుత్వం ఉదాసీనం గా ఉండటమే తప్పా..?మీకు జీతాలు కష్టం గా ఉన్నా1వ తారీకు ఇవ్వడం ప్రభుత్వ తప్పా..?వాస్తవాలు తెలుసుకోకుండా మీ పోరాటం ఎవరి మీద చేస్తారు..?అసలు మీరు చేస్తున్న ఉద్యోగానికి మీరూ న్యాయం చేస్తున్నారేమో గుండె మీద చేయు వేసుకొని చెప్పండి అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటే ఏంటి? వచ్చే వాడు చూసుకుంటాడు? వచ్చే వాడు అనుభవిస్తాడు అని బాధ్యత లేకుండా వ్యవహరించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కంటే ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు చెప్పి సహకరించమని కోరడం మంచి పరిణామం అని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలు చేసినప్పుడు వాస్తవాలు బయట పడ్డాయి..గత ప్రభుత్వంలో సమ్మె చేస్తే ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు, ఆ ప్రభుత్వం ఎన్ని బాధలు పెట్టింది అన్ని విషయాలు వాళ్ళ దృషి కి తేగా వాస్తవాలు తెలుసుకొని కేటీఆర్ డ్రామాలు అర్థం చేసుకొన్న కార్మికులు సమ్మె విరమించారు. రేవంత్ రెడ్డి ని దూషించిన తీరు..రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను చివరికి, బావమర్ది..ఇయ్యంకుడు నీ కూడా వదల లేదు. పదేపదే దొంగ అని రేవంత్ రెడ్డి ని అనడం ద్వారా తాను సంతోష పడుతూ పిచ్చి జోక్స్ తో ప్రక్క వారిని నవ్విస్తూ తన స్థాయి దిగజార్చుకొని ఒక జోకర్ హావభావాలు లతో రేవంత్ రెడ్డి సీఎం పదవికి పనికిరాడు అని చెప్పే ప్రయత్నం చేశాడు. డిల్లీ కి 42 సార్లు వెళ్ళడం తోనే ఖజానా ఖాళీ అయ్యిందని చెప్పడం పెద్ద జోక్, కెసిఆర్ ఫాం హౌస్ లో పడుకొని పాలన చేస్తే పోలీస్ సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ఫాం హౌజ్ కు వెళ్ళడం..కెసిఆర్ కోసం కిలోమీటర్ ల కొద్ది పోలీస్ సెక్యూరిటీ కి ఎన్ని వందల కోట్లు ఖర్చు చేశాడో కేటీర్ కు తెలియకపోవడం విచిత్రం. కెసిఆర్ పనికి మాలిన పాలనకు జనం చీకొడితే అధికారం దూరమవుతే ఇంకా సిగ్గులేకుండా మీడియా ముందు తప్పుడు లెక్కలు తప్పుడు మాటలతో రేవంత్ రెడ్డి వారిమీద బురద చల్లడం తో ప్రజలు చీదరించుకొన్నారు. కేటీఆర్ చేసిన తప్పుడు ఆరోపణల కు వెంటనే బుద్ధి చెప్పాలన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



షాబాద్ మే 6(ప్రజాజ్యోతి) : భూభారతితో రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవా లని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్, ఉత్తరాస్ పల్లి గ్రామాల్లో కొన సాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు భూ సమస్యల గురించి రైతులు ఇస్తున్న అర్జీలను స్వీకరించి వివరాలు తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో రూపాయలు 6 లక్షల 30,000 రూపాయల తో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. అంతకుముందు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరిత తాసిల్దారులు రమేష్ కుమార్, జగదీశ్వర్, మండలపార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ పురుషోత్తం రెడ్డి, రాములు గౌడ్, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్,మే 6,(ప్రజాజ్యోతి):
బీర్పూర్ మండలం లోని తుంగూర్ గ్రామంలో అకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను పరిశీలించి ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పంట నష్టాన్ని అంచనా



వేయాలని తెలిపారు ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది పడి పోయిన పొలాలను పరిశీలించి అంచనా వేయాలని అధికారులకు సూచించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వెంట మాజీ ఎంపీపీ రమేష్ మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు సింగిల్ విండో చేర్మెన్ నవీన్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్ యాదవ్ సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి మాజీ సర్పంచ్ జితేందర్ యాదవ్ మాజీ సర్పంచ్ ముక్క శంకర్, ఏఎంసి డైరెక్టర్ జోగిరెడ్డి మాజీ ఎంపీటీసీ తిరుపతి శ్రీను రాజన్న శేఖర్ లక్ష్మణ్ గంగాధర్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అఖిల్ అభిలాష్ మాజీ సర్పంచ్ భూమరావు మొండయ్య శేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల, మే 6, (ప్రజాజ్యోతి)
జిల్లాలోని చొప్పదండి, వేములవాడ, కోరుట్ల నియోజకవర్గం లో గల మండలాల యందు గ్రామాల వారిగా ఇందిరమ్మ గృహంలో అర్హత కలిగిన దరఖాస్తుదారులను గృహాల మంజూరి గురించి వెరిఫికేషన్ త్వరగా ఎంపిక చేయుటకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను



సంబంధించి మండల అధికారులు సూచించారు. అలాగే ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు సూచించిన అర్హులైన దరఖాస్తులు దారులను విచారించవలసిందిగా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి అనర్హులకు తావు లేకుండా గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో,మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ డిఇఇ మండల విచారణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

– 27 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పదవ తరగతి విద్యార్థులు

కోరుట్ల, మే 06, ప్రజాజ్యోతి ప్రతినిధి:
బాల్యం ప్రతి ఒక్కరికి ఎన్నో జ్ఞాపకాలను ఇస్తుంది. చిన్ననాటి ఆ మధురానుభూతులు ఎప్పుడు నెమరేసుకున్నా మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. అలాంటి బాల్య మిత్రులు 27 సంవత్సరాల తర్వాత కలిస్తే ఆ ఆనందమే వేరు. కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో



1998–99 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. అప్పటి పదో తరగతి విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. పైడిమడుగు గ్రామంలోని భక్తుల మర్రి వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కు సన్మానం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తారతమ్యం లేకుండా ఆటలాడుతూ పాటల పాడుతూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా వారు ఓ ప్రతిజ్ఞ చేశారు. సుమారు ఏభై మంది ఎక్కడున్న వారంకో సారి ఓ మొక్క నాటాలని తీర్మానించుకున్నారు. మొక్క నాటి వారి వారి బాల్య మిత్రుల గ్రూపులో సమాచారం ఇవ్వాలని ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతు బాధ్యతగా వారంకు మొక్క నాటి వాటి సంరక్షించే బాధ్యత కూడా తీసుకోనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10 వ తరగతి పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వారం రోజులలో పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 06:
పెద్దపల్లి పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవన కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పసుల వసంత కు ప్రభుత్వ రాయితీలు కల్పిస్తాం..

– జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ , జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్
– జిల్లా కలెక్టర్ ఎస్పీ తో వసంత విషయాన్ని చర్చించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల మే 06 ప్రజాజ్యోతి ప్రతినిధి:
చత్తీస్గడ్ కంకేర్ జిల్లా బస్తార్ డివిజన్ ఏరియా కమిటీ





మావోయిస్టు కార్యదర్శి గాంబల్ అలియాస్ మమత అలియాస్ వసంతక్క అక్కడి సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ సమక్షంలో గత కొద్ది రోజుల క్రితం అక్కడి ప్రభుత్వ ప్రకటన మేరకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు అక్కడ తనకు ఎలాంటి సంబంధాలు కానీ ఇల్లు కూడా లేక పోవడంతో చత్తీస్గడ్ కంకేర్ జిల్లా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్ తన స్వస్థలం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ లో ఉంటున్న తన బంధువుల సమాచారం అందజేయగా వారు అక్కడి వెళ్లి ఎస్పీ తో మాట్లాడి కోరుట్ల తీసుకు రావడం జరిగింది ఇట్టి విషయాన్ని తన అక్క కుమారుడు పసుల కృష్ణ ప్రసాద్ ఇట్టి విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు ను ఆశ్రయించగా మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండేంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ల వద్దకు వసంత ను తీసుకెళ్లి తన లొంగుబాటు గురించి వివరించి వసంత జీవనోపాధి తన కుమార్తె కు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం గురించి చర్చించి తప్పకుండా వసంత కు జీవనోపాధి తన కుమార్తె కు తగు ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనీల్ ,బలిజ రాజరెడ్డి ,పసుల కృష్ణ ప్రసాద్ ,పేట భాస్కర్, జిందం లక్ష్మీ నారాయణ ,జెట్టి లక్ష్మణ్, దర్శనాల రాజు, వసంత కుటుంబ సభ్యులు వుయ్యాల నర్సయ్య, శోభన్,పసుల హారీష్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి సీఎన్జి పనులు వేగవంతం చేయాలి

నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే 06:
వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని వేం పాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి



పనులు, పుట్ట పాక గ్రామం, మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఏక్లాస్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మంథని పట్టణం పాత పాల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ – మంచిర్యాల జాతీయ రహదారి కి సంబంధించి జరుగుతున్న సీ.ఎన్.జి పనులను వేగవంతం చేయాలని, 3 రోజుల వ్యవధి లోగా ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యాసంగి పంట సీజన్ లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామని అన్నారు.
మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ అందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ 3 రోజులలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని



ఆదివారం పేట గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి,రామగిరి తహసిల్దార్ సుమన్, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మౌనిక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ స్వప్నరాణి

సుల్తానాబాద్,మే 6 ( ప్రజా జ్యోతి)
ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ స్వప్నరాణి అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సెక్రటరీ రణధీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా జడ్జి స్వప్నరాణి హాజరై మాట్లాడుతూ. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశంతో, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల ఉద్యోగస్తులు, రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటని యువకులు లైసెన్స్ లు లేకుండా రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు నడపడం వల్ల అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి కారణమైన యువకులు, వారి యొక్క తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వరకట్న వేధింపులు, భూ తగాదాలు, గృహహింస కేసుల యొక్క చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ మధ్యకాలంలో యువత అత్యధికంగా చేలరేగుతున్న డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు లోను కాకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేశారు. గంజాయి, డ్రగ్స్ కేసులలో నేరం నమోదవుతే, కఠినపరమైన శిక్షలు తప్పవని తెలిపారు. అనంతరం ప్రజల యొక్క సమస్యలను జిల్లా జడ్జి స్వప్నరాణి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రణధీర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## నిషేధిత ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

– మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్

కోరుట్ల మే 06 ప్రజాజ్యోతి ప్రతినిధి:
నిషేధిత ప్లాస్టిక్ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కోరుట్ల





మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. కమిషనర్ ఆదేశాల కోరుట్ల పట్టణంలోని కిరాణా షాపులు, ప్లాస్టిక్ ఏజెన్సీలలో నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పురపాలక అధికారులు మంగళవారం తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా షాపులలో అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని, సుమారుగా 4000/– రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్.మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు తొందర తీసుకోవాలని సూచించారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ ల వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో మున్సిపల్ చట్ట ప్రకారం జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది హేమంత్, రాజు, జవాన్ రమేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి), మే06:
పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్లు ప్రారంభం

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ వెల్లడి

పాల్వంచ(రూరల్), మే 06, ప్రజాజ్యోతి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో 2025–26 సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్లు పొందుట కొరకు దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్లు ప్రారంభమైనవి అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల గత సంవత్సరం నాక్ "ఏ"గ్రేడ్ తో పాటుగా అటానమస్ హెూదా పొందిన జిల్లాలోనే ఏకైక కళాశాల అని ఆమె తెలిపారు. కళాశాలలో సాంప్రదాయ కోర్సులు అయినటువంటి బిఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ లైఫ్ సైన్స్ వంటి వాటితో పాటుగా ఈ సంవత్సరం నైపుణ్య అభివృద్ధి కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందని దానిలో భాగంగా బీకాంలో ఈ కామర్స్ ఆపరేషన్స్, బిఏ లో కంటెంట్, క్రియేటివ్ రైటింగ్, బిఎస్సి లో హెల్త్ కేర్ మేనేజ్మెంట్ అండ్ ఫార్మాసిటికల్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ వంటి కోర్సులను ఈ సంవత్సరము కొత్తగా ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కోర్సులను కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎద్యుకేషన్ దేవసేన ఐఏఎస్ ఆదేశానుసారం ఈ సంవత్సరం ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. ఈ కొత్త కోర్సులకు ఫీజులను ప్రభుత్వం భరిస్తుందని విద్యార్థులు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఈ కొత్త కోర్సుల ద్వారా






విద్యార్థుల్లో మంచి నైపుణ్యాభివృద్ధి సాధించటంతో పాటుగా ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగా లభిస్తాయని అన్నారు. అదేవిధంగా కళాశాలలో ఎన్ సి సి యూనిట్, ఎన్ఎస్ఎస్ లో రెండు యూనిట్లు ఉన్నాయని విద్యార్థులు ఎన్సిసిలో ఎన్ఎస్ఎస్ లో జాయిన్ అయిన తర్వాత వారి ప్రతిభను బట్టి సర్టిఫికెట్ పొందిన తర్వాత వారికి ఉద్యోగాలలో మంచి వెయిటేజ్ లభిస్తుందని తెలియజేశారు. కళాశాలలో అనుభవజ్ఞులైనటువంటి పీహెచ్డీ నెట్ సెట్ అర్హతలు కలిగినటువంటి అధ్యాపక బృందము కలిగి ఉన్నామని అన్నారు. విశాలమైనటువంటి తరగతి గదులు, మంచి క్రీడా ప్రాంగణము, పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంతో పాటు, ప్రతి క్లాసులో స్మార్ట్ బోర్డ్ గ్రీన్ బోర్డుతో పాఠాలను చెప్పడం జరుగుతుందని, అదేవిధంగా కళాశాలలో 30 లక్షల విలువ చేసే కంప్యూటర్ ల్యాబ్, అధునాతన సౌకర్యాలు కలిగినటువంటి కళాశాల డిజిటల్ లైబ్రరీ, ఆర్వో వాటర్ ప్లాంట్, విశాలమైనటువంటి సెమినార్ హాలు కలిగి ఉందని స్పష్టం చేశారు. వివిధ రకాల ఎక్విప్మెంట్ కలిగిన సైన్స్ ప్రయోగశాలు కూడా కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ సంవత్సరం కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయిలో యూనివర్సిటీ స్థాయిలో లాన్ టెన్నిస్ వాలీబాల్, కిక్ బాక్సింగ్ వంటి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం జిల్లా క్రీడా శాఖ నుండి కళాశాలకు దాదాపుగా మూడు లక్షల విలువ చేసేటువంటి క్రీడా సామాగ్రి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం రెండు లక్షల విలువ చేసే రైఫిల్ షూట్ పరికరాలను బాలబాలికల కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరము బాలికల కొరకు అన్ని వసతులతో కూడినటువంటి చక్కని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవంతిని కూడా కళాశాలలోనే నిర్మించడం జరుగుతుందని ఇది చుట్టుపక్కల ఉన్నటువంటి పేద విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలియజేశారు. ఇంత మంచి సౌకర్యాలు కలిగినటువంటి జిల్లాలోనే మొట్టమొదటి అటానమస్, ఏ గ్రేడ్ కళాశాల అయినటువంటి మన కళాశాలలో తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించడం కోసం తప్పనిసరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లోనే జాయిన్ చేయాలని ఆమె కోరారు. దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఈనెల 21 వరకు చివరి గడువు కాబట్టి అందరూ కూడా తప్పనిసరిగా కళాశాలకు విచ్చేసి కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటగిరి రాంబాబు సంప్రదించగలరని ఆమె కోరారు. అడ్మిషన్ల కొరకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ–9247864403, దోస్త్ కోఆర్డినేటర్ కోటగిరి రాంబాబు–9550836631. సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తిచేయాలి

- పది ఎకరాలకు ఒక ఫామ్ పాండ్ తప్పనిసరి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా త్వరితగతిన రూపొందించాలి
- టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి : జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిలో ఇంకుడు గుంతల నిర్మాణాలు వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో పురోగతిలో ఉన్న ఇంకుడు గుంతల నిర్మాణం, పామ్ పాండ్స్ నిర్మాణాలు ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా ల పై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు , సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర అన్ని కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రతి ఎకరానికి ఐదు ఇంకుడు గుంతలు అర ఎకరానికి మూడు ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే వర్షం నీరు నిలువ ఉంటాయో గుర్తించి అటువంటి చోట ఎక్కువ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతల నిర్మాణాలు ఉండాలన్నారు. అయినా ఇంకుడు గుంతల నిర్మాణాలను లను పంచాయతీ సెక్రటరీలు జల్ సెంచెయ్ జెన్ భాగీ దారి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. జెల్ స%శీ%చెయ్ జన్ భాగీదారి లో దేశంలోనే మొదటి స్థానంలో జిల్లాను నిలపాలని అధికారులను ఆదేశించారు.
వచ్చేవారం నుండి వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని వ్యవసాయానికి యోగ్యమైన భూముల్లో నీటి కుంటల నిర్మాణానికి మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడున్నర లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నదని దానిలో పదో వంతు 34 వేల నీటి కుంటలు త్రవ్వకాలు చేపట్టాలని, 10 ఎకరాలకు ఒక నీటి కుంట తప్పనిసరిగా ఉండాల్సిందే అని కలెక్టర్ చెప్పారు. ఉపాధి హామీ సిబ్బంది , వ్యవసాయ అధికారులు సమన్వయంతో నీటికుంటలకు మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నీటి కుంటల నిర్మాణం చేపడతామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా నీటి కుంటల ఆవశ్యకత పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నీటి కుంటలో నిర్మించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని చేపల పెంపకం చేపట్టవచ్చని తెలియజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు గురించి అవగాహన కల్పించాలన్నారు. మునగ సాగు చేసి విజయం సాధించిన రైతుల గురించి చెప్పాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా రూపకల్పన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంతకం చేసిన జాబితాను ప్రతిరోజు వార్డు, గ్రామ, మండల స్థాయి నివేదికలను అందించాలన్నారు. పూర్తి అయిన జాబితాలను ఇన్చార్జి మంత్రి అనుమతి కొరకు ప్రతిరోజు పంపించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### వర్షాకాలంలోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

### భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

### కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి





కూసుమంచి, మే 06 ప్రజా జ్యోతి: కూసుమంచి మండల పరిధిలోని పలు గ్రామాలలో మంగళవారంసంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి మండలం నేలపట్ల గ్రామం ఎస్సీ కాలనీలో 24 లక్షలతో, మల్లేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 36 లక్షలు, జక్కేపల్లి ఎస్సీ కాలనీలోని 20 లక్షలు అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు,15 కోట్ల అంచనా వ్యయంతో పాలేరు పట్టణ పరిధిలో సూర్యాపేట– అశ్వరావుపేట రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. నేలపట్ల గ్రామంలో పెండింగ్ అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు వర్షాకాలంలోపు పూర్తి చేస్తామని, ఇండ్లపై నుంచి వెళ్తున్న హై టెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించే కార్యక్రమం చేపట్టామని, గ్రామాల మధ్య లింక్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని, సాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం రేషన్ ద్వారా నిరు పేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు.రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, కూసుమంచి మండల తహశీల్దార్లు కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా యువ వికాసం లబ్దిదారుల ఎంపిక

### ప్రతి విభాగంలో కేటాయించిన యూనిట్ల లో 1:2 నిష్పత్తిలో జాబితా అందించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: స్థానిక రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి మండలంలో ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసీ వర్గాల క్రింద రాజీవ్ యువ వికాసం క్రింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని ధృవీకరణ చేశాం, అర్హుల ఎంపికకు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ 90 శాతం పైగా పూర్తయిందని అన్నారు. తుది లబ్దిదారుల జాబితా ప్రతి విభాగంలో తయారు చేయాల్సి ఉంటుందని, బ్యాంకర్ల చేత లింకేజి రుణాలు మంజూరు చేసుకొని, జూన్ 2 నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందని అన్నారు. యువ వికాసం పథకం లబ్దిదారుల జాబితా ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడులకు తావు ఇవ్వడానికి వీలు లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో న్యాయంగా ఉన్న అర్హుల జాబితాను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో వివిధ విభాగాలకు కేటాయించిన యూనిట్ల లక్ష్యం మేరకు 1:2 నిష్పత్తిలో లబ్దిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా ప్రజల జీవితాల్లో మంచి మార్పు సాధ్యమవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. యువ వికాసం దరఖాస్తుదారులలో లబ్దిదారుల ఎంపిక సమయంలో దివ్యాంగులకు, మహిళలకు, అతి పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నాణ్యతతో కూడిన 1:2 నిష్పత్తి జాబితా త్వరితగతిన సమర్పించాలని, ప్రభుత్వం నుంచి బీసీ ఫెడరేషన్ లకు కేటాయింపు జరగకపోతే, మన జిల్లాలో ఉన్న జనాభా లెక్కల ఆధారంగా కేటాయింపు చేసి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## పది పాసైన విద్యార్థులను సన్మానించిన అంజన్న

### మంచిగా చదివి ఉన్నతిగా ఎదగాలని కోరిన అంజన్న





కూసుమంచి, మే 6 ప్రజా జ్యోతి: పది పాసైన విద్యార్థులు.. భవిష్యత్ చదువుల్లో మంచిగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని, ఉన్న ఊరికి..కన్నవారికి పేరు తీసుకురావాలని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య అకాంక్షించారు. ఇటీవలే ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలకు చెందిన సురభీ సుశ్వాంతి, రేపాకుల సాహితీ, పోతురాజు అస్మిత, ఐతగాని సరస్వతి, డి. శ్రావణి, మాదారపు శ్రీజ, దారావత్ సచిన్, ద్రావిడ్ జితేందర్ మరి కొంత మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెండ్ర అంజయ్య, మరో పూర్వ విద్యార్థి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ముందుగా విద్యార్థులందరికీ స్వీట్లు పెట్టి అభినందించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత చదువులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెండ్ర అంజయ్య మాట్లాడుతూ పది పాస్ అయినా విద్యార్థులు ఇంటర్ మీడియట్ లో చేరబోతున్నారని, ఇంటర్ యువత భవిష్యత్ కు పునాది వేసే మొదటి అడుగు లాంటిదని అన్నారు. ఇప్పటి వరకు చదివింది ఒక ఎత్తు అయితే ఇంటర్ మీడియట్ ఒక ఎత్తు అని, మీ భవిష్యత్ ను పరిగణంలోకి తీసుకొని మంచిగా కష్టపడి, ఇష్టంతో చదువుకోవాలని కోరారు. మంచి చదువులతో ఉన్నతిగా ఎదగాలని ఆకాంక్షించారు. మంచి మార్కులతో, ఉన్నత చదువాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఎస్. రాజా, ఎం. నిరజా గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా అన్నపురెడ్డిపల్లి వాసి



అన్నపురెడ్డిపల్లి, మే 6, ప్రజా జ్యోతి : అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అన్నపురెడ్డిపల్లి నివాసి, ప్రస్తుతం గవర్నమెంట్ తెలుగు లెక్చరర్ గా పనిచేస్తున్న పరస వెంకటేశ్వర్లు ను ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తమ సర్టిఫైడ్ ట్రైన ర్ గా గుర్తిస్తూ సర్టిఫికెట్ జారీ చేసింది. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్, లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన, వ్యక్తిగతమైన సమస్యలను ఆటంకాలను అధిగమించడానికి వీరి సేవలను వినియోగించుకునేటట్లు అర్హత కల్పించింది. నెల రోజులపాటు పైన చెప్పిన అంశాలలో శిక్షణ ఇచ్చి 98% స్కిల్ గుర్తించామని పేర్కొంటూ నిన్న ఖమ్మంలో జరిగిన రీజియన్ త్రీ ట్రైనర్స్ క్యాంపులో అవార్డు ప్రధానం చేయడం జరిగింది. వివిధ సంస్థలు, వ్యక్తులు వీరి సేవలను ఉపయోగించుకొని ఉత్తమ జాతీయవాదులుగా స్కిల్డ్ పర్సన్స్ గా పెంపొందాలని కోరుకున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న లారీ రేషన్ బియ్యం పట్టివేత

### కొత్తగూడెం వన్ టౌన్ పోలీసుల తనిఖీలు

### 687 బస్తాలలో 343 క్వింటాల పిడిఎస్ బియ్యం స్వాధీనం

### వీటి విలువ రు.12,36,600 లక్షలు

### అదుపులో నలుగురు వ్యక్తులు..మరో నలుగురు పరారీ

### వివరాలు వెల్లడించిన కొత్తగూడెం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

కొత్తగూడెం, మే 6, ప్రజాజ్యోతి: పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి వెళ్తున్న లోడ్ రేషన్ బియ్యం లారీని వాహన తనిఖీల్లో గుర్తించి అదుపులోకి తీసుకొని స్వాధీనం చేసుకున్న సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. కరుణాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాధారణ వాహన తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్.ఐ.సి కార్యాలయ ప్రాంతంలో వన్ టౌన్ ఎస్సై జి.విజయ కుమారి తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సి.జి 04 పి.ఎక్స్ 0717 (సి . జి.04 పి.ఎక్స్ 0717) నెంబర్ గల ఓ కంపెనీకి చెందిన లారీ అనుమాన స్పందనంగా రోడ్డు పై వెళుతూ కనిపించింది. ఇది గమనించిన ఎస్సై ఆ లారీని ఆపివేసి అదుపులోకి తీసుకొని విచారించారు. ఆ లారీలో నలుగురు వ్యక్తులతో పాటు 687 బస్తాలలో సుమారు 343 క్వింటాల పి.డి.ఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా తరలిస్తున్న పి.డి.ఎస్ బియ్యం లారీతో పాటు నలుగురు నిందితులను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ పి.డి.ఎస్ బియ్యాన్ని పొరుగు తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన పి.డి.ఎస్ బియ్యాన్ని ప్రజల వద్ద నుంచి కే.జీ రు.12 చొప్పున కొనుగోలు చేసి చత్తీస్గఢ్ ఇతర రాష్ట్రాలకు ఒక కే.జీకి రూ.20 చొప్పున అమ్ముకునేందుకు వెళ్తున్నట్లు బహిర్గతమైందని సీ.ఐ తెలిపారు. పట్టుబడిన బియ్యం విలువ సుమారు రు.12,36,600 లక్షలు ఉంటుందని వివరాలు వెల్లడించారు. నిందితులు నలుగురిపై కేసు నమోదు చేసి, పరారైన మరో నలుగురి కోసం దర్యాప్తు వేగంగా చేస్తున్నట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు. అదుపులో తీసుకొని కేసు నమోదు చేసిన వారిలో.. చప్పిడి వెంకటకృష్ణ, చల్లంగుల రామ్మోహన్ రావు, భువనేశ్వర సాహూ, చిత్తరంజన్ తారక్, తదితరులపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పరారీలో ఉన్న మరో నలుగురు వ్యక్తులపై దర్యాప్తు చేస్తున్నారు. మొత్తం ఎనిమిది మందిపై కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యాయి. చాకచక్యంగా వ్యవహరించి లోడు బియ్యం లారీని పట్టుకున్నందుకు వన్ టౌన్ పోలీస్ సిబ్బందిని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నడిగూడెం, మే 6, ప్రజా జ్యోతి: మండల కేంద్రమైన నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2006–2007 విద్యా సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం జరిగింది. చదువు నేర్పిన గురువులను ఘనంగా




సన్మానించారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చాలాకాలం తర్వాత కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగటం ఆనందంగా ఉందన్నారు. తమ పిల్లలు కూడా ఉన్నత స్థాయికి ఎదిగేలా చదివించాలన్నారు. మంచిగా చదువుకొని పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడంతోపాటు మంచి స్థాయికి ఎదగటం వెనక తల్లిదండ్రుల గురువుల కృషి ఎంతో ఉందన్నారు. ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనము జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, రమణమ్మ, అనురాధ, కరుణాకర్ రెడ్డి, రాంబాబు, మూర్తి, కోటయ్య పూర్వ విద్యార్థులు త్రివేణి, కవిత, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### సిఐటియు జిల్లా నాయకుడు బండపల్లి శివరాములు

వంగూర్, మే 6(ప్రజాజ్యోతి): కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు మే 20 నా చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు పిలుపునిచ్చారు ఆయన మంగళవారం వంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం డాక్టర్ శృతి సిహెచ్ఓ సుధాకర్ లాల్ లకు ఆశా వర్కర్లతో కలిసి సమ్మె నోటీసు ను అందజేశారు అనంతరం శివరాములు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తీసుకొచ్చి కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు యజమానులకు అనుకూలంగా లేబర్ కోడ్లను తీసుకొస్తుందని అన్నారు అట్టి లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికుల సంక్షేమం కోసం చట్టాలను తీసుకురావాలని ఉన్నారు పెరుగుతున్న ధరలను అరికట్టకుండా సామాన్య ప్రజలపై భారాల మోపి పారిశ్రామిక వేత్తలకు కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తుందని అన్నారు అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం ఐకెపి వివో ఏ తదితర స్కీములలో పనిచేస్తున్న వర్కర్స్ కు కనీస వేతనం 26000 ఇవ్వాలని సంవత్సరాల తరబడి డిమాండ్ చేస్తున్న పట్టించుకోకుండా వారితో ఎట్టి చాకిరి చేయించుకుంటుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ప్రతిఘటించడానికి కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మికులు ఉద్యోగులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు బి సూర్య కళ కార్యదర్శి కే సూర్యకళ ఉపాధ్యక్షురాలు సుమతమ్మ మండల కమిటీ సభ్యులు వెంకటమ్మ మాధవి మహేశ్వరి నిర్మల అలివేల ధనమ్మ లక్ష్మమ్మ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా వికలాంగుల పునరావాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం

సుల్తానాబాద్ మే 6 (ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త కాంగ్రెస్ నాయకులు పిడుగు



రాధమ్మ పోచాలు పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం వికలాంగుల పునరవస కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పిడుగు పోచలు మాట్లాడుతూ హంగు హర్బటాలకు దూరంగా ఉండి పిల్లలకు ఒక పూట భోజనం పెట్టడంలో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం ఎంత అవసరమని తెలియజేశారు అలాగే పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గరిగే శ్రీనివాస్ శ్రీదేవి పకీర్ యాదవ్ తో పాటు పిడుగు పోచాలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారత్ దేశంలో ఉన్న పాకిస్తానీలను వెల్లగొట్టాలని తహసిల్దార్ కు బిజెపి వినతి

### బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్

కాల్వ శ్రీరాంపూర్, ప్రజాజ్యోతి మే 5: భారత దేశంలో ఉన్న పాకిస్తాన్ దేశీయులను వెంటనే పంపించాలని బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తహసిల్దార్ జగదీశ్వరరావుకు మంగళవారం రోజున వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమార్ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్ కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు చిర్లంచ తిరుపతి బీజేవైఎం మండల అధ్యక్షుడు పూరెల్ల దిలీప్ బిజెపి పార్టీ నాయకులు దాసరి కృష్ణ కారుపాకల శంకర్ కొమ్ము రాజేందర్ మహేందర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు



## నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

- **తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇళ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించాలి**
- **నిరుపేదలైన లబ్దిదారులకు డ్వాక్రా ద్వారా రుణాలు మంజూరు చేయాలి**
- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి: స్థానిక నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయింపు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతి, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాలలో 878 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే, 409 ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించామని, 370 లబ్దిదారులకు ప్రభుత్వం మొదటి విడత లక్ష రూపాయల ఆర్థిక సహాయం విడుదల చేసిందని అన్నారు. మిగిలిన గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అధికారులు వివరించారు. మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన ఇళ్ల పురోగతి, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికపై కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ఒక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను గ్రౌండింగ్ చేసే ముందు పైగా పేదలకు అందించామని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించని లబ్దిదారులతో చర్చించి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, డబ్బు సమస్య ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే, 10 వేల 921 దరఖాస్తులు సర్వే చేసి 9 వేల 150 దరఖాస్తులకు అర్హత ఉందని తేలిందని తెలిపారు. తుది లబ్దిదారుల జాబితా ర్యాండమ్ గా చెక్ చేసి అర్హులకు మాత్రమే




సంబంధిత లబ్దిదారులకు, మేస్త్రీ లకు మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇంటిని ఎలా నిర్మించుకోవాలో హౌజింగ్ శాఖకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మండల కేంద్రాలలో జరుగుతున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి వివరాలు ప్రతి వారం రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం 4 విడతల్లో లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందిస్తుందని, మొదటి విడత పెట్టుబడి పెట్టలేని నిరుపేదలు ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని, పైలెట్ ప్రాజెక్టు లో దాదాపు 300 క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వివరాలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి ఫోటో తీసి అప్ లోడ్ చేస్తారని, వీటిని అసిస్టెంట్ ఇంజనీర్, డీ.ఈ. క్షేత్ర స్థాయిలో ధ్రువీకరణ చేస్తారని, జిల్లా కలెక్టర్ ఆమోదం తర్వాత ప్రభుత్వానికి వెళ్లి లబ్దిదారులకు చెల్లింపులు జరుగుతాయని అన్నారు. వివాదాలకు తావు లేకుండా లబ్దిదారుల జాబితా ఎంపిక చేయాలని, ఖమ్మం జిల్లాలో డబ్బులు లేని కారణంగా గ్రౌండ్ చేయకుండా ఎవరు వేచి చూసేందుకు వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా లబ్దిదారులతో సమావేశం నిర్వహించి అవసరమైన వారికి డ్వాక్రా రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాకు 14 వేల 763 జాబితాలో చోటు కల్పించారా లేదా గమనించి వివరాలు అందించాలని అన్నారు. ర్యాండమ్ చెక్ పూర్తి చేసుకున్న తర్వాత ఎంపిక చేసిన అర్హుల జాబితాను ఆమోదం తీసుకొని గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులకు మాత్రమే ఇళ్ల కేటాయింపు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఈఈ హౌసింగ్ బి. శ్రీనివాస్, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ కల్లూరు రాంచందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టుకి డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ ఏర్పాటు చేయాలి.. లేకుంటే ఉద్యమం తప్పదు

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

కొత్తగూడెం కలెక్టరేట్, మే 6, ప్రజా జ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన సీతారామ ప్రాజెక్టుకి డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ కి నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని





లేకుంటే జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని చేపట్టాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు హెచ్చరించారు. మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం ముంతాజ్ ఫంక్షన్ హాల్ నందు ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్ షాప్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 19 కోట్లతో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూములు నష్టపోయి కాలువలు తీశారని అయినా జిల్లాకి నీరు ఇవ్వటానికి కావలసిన డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ నిర్మాణం చేపట్టకపోతే జిల్లా ఎండిపోయే అవకాశం ఉందని ఆయన అన్నారు . జిల్లా నుండి నీరు పోతున్నా జిల్లాకు చుక్క నీరు లేకపోతే జిల్లా ప్రజలు చూస్తూ ఊరుకోవాలా అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . జిల్లాకి అన్యాయం జరుగుతుంటే తెలంగాణ రైతు సంఘం చూస్తూ ఊరుకోదని దీనిపై ఈ నెల 20వ తేదీ వరకు గ్రామ గ్రామాన సభలు పెట్టి ప్రజలను చైతన్యం చేస్తామని, ఈ నెల 30వ తేదీ వరకు మండల స్థాయి ధర్నాలు నిర్వహించి, అనంతరం జాతాలు నిర్వహించి, జిల్లా కలెక్టర్ కార్యాలయం దిగ్బంధిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ జిల్లా లో ప్రాజెక్టుకి భూములు ఇచ్చిన మిగిలిన భూములకి సబ్ కాలువలు ఏర్పాటు చేసి జిల్లాలో మొదటి డిజైన్ ప్రకారం మూడున్నర లక్షలు ఎకరాలు అవసరం ఉందని ఆయన అన్నారు. కానీ ప్రభుత్వం డిజైన్ మార్చి 2 లక్షల కుదించిందని ఆ రెండు లక్షల కూడా నేడు నీళ్లు వచ్చే అవకాశం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇదేవిధంగా వ్యవహరిస్తే జిల్లా రైతాంగాన్ని కూడా అధికారాంతరంగాన్ని దిగ్బంధించే వరకు పోరాటానికి కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, నాయకులు కున్సా ధర్మ , దొడ్డ లక్ష్మీనారాయణ, కొండ పోయిన వెంకటేశ్వర్లు, రవికుమార్, సత్యనారాయణ, కేశవరావు, తిరుపతిరావు, శ్రీకాంత్, శంకర్, వెంకటేశ్వర్లు, వినోద్, శ్రీనివాసరావు, వెంకట్రావు, రామారావు, శంకరయ్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచిపోవాలి

### అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 6: భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ



పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కి పెద్దపల్లి రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షులు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది మరియు వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది. ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగింది. భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే మున్సిపల్ కమిషనర్ మండల రెవెన్యూ అధికారి పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కోరడం జరుగుతుంది. ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలిపీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు కూడా పాకిస్తాన్ కి వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగింది

ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్ వొళ్లే తిరుపతి ఉప్పు కిరణ్ గుడ్ల సతీష్ పడాల శ్రీధర్ మామిడి ఉమేష్ బొడ్డుపల్లి కుమార్ గాండ్ల రాజేశం వేణు కుక్క అంజి శివ సాయి తిరుపతి మహేష్ కుమార్ సురేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం



మొదటిపేజీ తరువాయి..

మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు- ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు-, తర్వాత 8.29 లక్షల కోట్లు- అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత ఉన్నదని చెప్పారు. రైతుబంధు, విద్యుత్ సరఫరా, నీటి కొరత వంటి అంశాల్లో కేసీఆర్ హయాంలో స్థిరత ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొంది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు వారినే ప్రజల ముందుకు విలన్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కేటీ-ఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన కేసీఆర్ పాలన తరువాత ఇప్పుడు విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఖేల్ కతం..

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వలేదనే ఆరోపమనలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. అదేవిధంగా అప్పు కోసం వెళితే తనను చెప్పులు ఎత్తుకెళ్లేవాడిలా చూస్తున్నారని అన్న సీఎం వ్యాఖ్యలపై.. బండి సంజయ్ అది కాంగ్రెస్ కల్చర్ కావొచ్చేమోనని సెటైర్లు వేశారు. ప్రజలకు, ఉద్యోగులకు ధైర్యం చెప్పాల్సింది పోయి రాష్ట్రం దివాళా తీసిందంటూ వారిలో అధైర్యం నింపుతారా అని ముఖ్యమంత్రి ని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో రాష్ట్రం పరువు పోయిందని కామెంట్ చేశారు. ఇలా కుటుంబ పెద్దే చేతులెత్తేస్తే పరిస్థితి ఏంటని అన్నారు. ప్రభుత్వం నడపలేమనే స్థితిలో ఉన్నామంటూ కాంగ్రెస్



చేతులెత్తేసిందని పేర్కొన్నారు. ప్రజలు తమను ఓట్లు వేసి గెలిపించారని.. ఏం చేస్తారో చేసుకోండి అంటూ గాలికి వదిలిసినట్లుగా పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంపై రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనే విషయం ఎన్నికలకు ముందే కాంగ్రెస్కు తెలుసని.. అప్పుల గురించి తెలిసే హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి ఇండైరెక్ట్‌గా చెప్పారని ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. 'సంవిధాన్' చేతబట్టి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని.. రాహుల్ సమాధానం చెప్పి తీరాల్సిందేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కథ 'ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్' అన్న తీరుగా మారిందిని.. సీఎం వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని అన్నారు. ఇక వృద్ధులకు రూ.4 వేల ఫించన్ ఇవ్వరని, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం ఉత్త మాటలేనని తేలిందని అన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇక రాదని, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా ఇవ్వరనే విషయం తేల్చేశారని పేర్కొన్నారు. మోసాల కాంగ్రెస్ను ఇక వదిపెట్టబోమని బండి సంజయ్ అన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

కామారెడ్డి, ప్రజాజ్యోతి ప్రతినిధి, మే 6: కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలైన పుల్లూరి బాలవ్వ ఈ నెల 5వ తారీఖున మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం ప్రకారం ఆమె మృతి చెందే వరకు ఆమె పనులు ఆమెను చేసుకునేదని, ఏ పనికైనా ఇతరులపై ఆధారపడకుండా చురుకుగా ఉండేది ఆమెకు కొద్దిపాటి జ్వరం వచ్చి ఇ నెల నాలుగవ తేదీన మృతి చెందడం జరిగిందన్నారు. శతాధిక వృద్ధురాలు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## రెండోసారి బిజెపి అధ్యక్షుడిగా ఐలయ్యయాదవ్

జగదేవపూర్: మే 06(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల బిజెపి అధ్యక్షుడిగా రెండవసారి దాసరి అయిలయ్య యాదవ్ నియామకమయ్యారు. మంగళవారం సిద్దిపేట పట్టణ కేంద్రంలో బిజెపి కార్యాలయంలో జగదేవపూర్ మండల బిజెపి అధ్యక్షుడిగా నియామకమైన దాసరి. అయిలయ్య యాదవ్ ను పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి అయిలయ్య యాదవ్ మాట్లాడుతూ బిజెపి జగదేవపూర్ మండల అధ్యక్షుడిగా నాకు రెండవసారి అవకాశం రావడానికి సహకరించిన ఎంపీ రఘునందన్ రావుకు, ఎంపీ ఈటెల రాజేందర్ కు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కు, బిజెపి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జగదేవపూర్ మండలంలో గ్రామ గ్రామాన బిజెపి బలోపేతానికి కృషి చేస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ బిజెపి నాయకత్వం అడుగుజాడల్లో ముందుకు సాగుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం కోసం నా వంతు శక్తి మేరకు పనిచేస్తానని అన్నారు. ప్రజా సంక్షేమ పాలన బిజెపికే సాధ్యమని అన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967